

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శుక్రవారం 2 మే 2025

పేజీలు 11




## తగ్గేదేలే అంటున్న మద్యం మాఫియా

**విచ్చలవిడిగా మద్యం విక్రయాలు... కోట్లు దోచేస్తున్న వైనం**

**పేటలో పత్తాలేని అధికారులు**

**గ్రామాల్లో విచ్చల విడిగా బెల్టు షాపులు..**

**పేదవాడి రక్తాన్ని జలగల్లా పీల్చు కొంటున్న సిండికేట్..**

**స్టేషన్‌కే పరిమితం అవుతున్న సిబ్బంది...**

**బెల్టు షాపులపై కేసులు టార్గెట్ కూడ సిండికేట్ దే భాధ్యత**

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం పరిధిలోని సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం, మండలాల్లో మద్యం ఏరులై పారుతుంది. ఎవరైతే మాకేంటి అన్న చందంగా మద్యం తగ్గేదిలే అంటూ విచ్చలవిడిగా మద్యం విక్రయాలు చేస్తున్నారు. సులూరుపేటలో మాత్రం అధికారులు కళ్ళు లేని కబోది లా చూస్తూ ఉండిపోతున్నారు. కోట్లలో అక్రమంగా మద్యం విక్రయాలు సాగుతుంటే పట్టించుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అవినీతికి అలవాటు పడ్డ అధికారులు చూస్తూ ఉండడంపై పేట ప్రజలు ఆగ్రహంవ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో త్రాగడానికి నీళ్ళు లేక పోయినా ప్రతి గ్రామంలో 4బెల్టు షాపులును పేదలకు అందుబాటులోకి తీసుకొచ్చిన మద్యం సిండికేట్ వాపారస్తులు, పేదలు రక్తదానం మాత్రం చేయటం లేదు. కనీసం పేదల రక్తాన్ని జలగల్లా, దోమలు లాగ పిల్చుకున్నట్టు బెల్టు షాపులు నిర్వాహకులు మాత్రం పేదల రక్తాన్ని పీల్చు కొంటున్నారు. పేద వాడికి అందుబాటులోకి రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన రూ.99 బాటిల్ ధర బెల్టు షాపులో రూ.140లు చొప్పున అమ్ముకొంటూ పేదల సంపదల ను దోచు కొంటున్న బెల్టు నిర్వహకులు. సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో సుమారు 21 మద్యం షాపులు మాత్రమే ప్రభుత్వ లెక్కల్లో ఉన్నాయి. కాని మండలంలో 19పంచాయతీలు, 45గ్రామాల ఉన్నాయి. అయితే ప్రతి గ్రామంలో

మిగతా 8లో

## ప్రధాని సభకు ప్రజలు వెళ్ళుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర రాజధాని పునర్నిర్మాణ పనులకు శుక్రవారం శ్రీకారం



చుట్టుటకు విజయవాడ సభలో పాల్గొనుటకు విచ్చేయుచున్నారని, జిల్లా నుండి ప్రజలు సభకు వెళ్ళుటకు ఏర్పాట్లు జాగ్రత్తగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్.ఎస్ అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ బుధ, గురువారాల్లో అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ అమరావతి పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడానికి ప్రధానమంత్రి రానున్న నేపథ్యంలో, రాష్ట్ర రాజధాని నిర్మాణంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రజల భాగస్వామ్యం ఉండాలనే సత్సంకల్పంతో జిల్లాలోని ప్రతి నియోజకవర్గం నుండి పది బస్సులకు తగ్గకుండా ప్రజలను స్థానిక ప్రజా ప్రతినిధుల సమన్వయంతో అమరావతిలో జరిగే సదరు సభకు జాగ్రత్తగా జిల్లా నుండి తీసుకెళ్లి తిరిగి వారిని సురక్షితంగా తీసుకురావాల్సి ఉంటుందని అందుకు సంబంధించి మొత్తం ఏర్పాట్ల సమన్వయం జెసి శుభం బన్సల్ చూడాలని సూచించారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గ ప్రత్యేక అధికారులు వారి వారి నియోజకవర్గం నుండి ప్రజలను సదరు సభకు పూర్తి సౌకర్యాలతో తరలించే బాధ్యత చూసుకోవాలని

మిగతా 2లో

## టీటీడీ భద్రత ఏర్పాట్లపై విజిలెన్స్ ఆక్టోపస్, ఇంటెలిజెన్స్‌తో ఎస్పీ సమావేశం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పోలీసు అధికారులు, టీటీడీ విజిలెన్స్ అధికారులు ఆక్టోపస్, ఇంటెలిజెన్స్ అధికారులతో తిరుపతి జిల్లా పోలీసు కమాండ్ కంట్రోల్ రూంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ జిల్లా ఎస్పి, సి.వి.అండ్ ఎస్ఓ తిరుమలలో



ఉన్నటువంటి వెడ్డింగ్ కాంట్రాక్టు లేబర్ కాంట్రాక్టు తనిఖీలను చేయాలని సూచించారు. ప్రతి రోజు విజిలెన్స్ అధికారులు ఒక సెక్టార్ హాకర్స్‌ను తనిఖీ చేసి ఆధార్‌కార్డులను పరిశీలించాలన్నారు. అంతే కాకుండా హాకర్స్‌ను నిత్యం తనిఖీలు చేయాలని హకర్స్‌గా ఆథరైజేషన్ లేనటువంటి వాళ్ళని ఎట్టిపరిస్థితుల్లో తిరుమలలో ఉంచరాదని సూచించారు. తిరుపతి, తిరుమలలో నిత్యం తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. అర్ధరాత్రి సమయం దాటిన తరువాత రోడ్డు మీద తిరుగుతున్న కొత్తవారి ఫింగర్ ప్రింట్స్ తీసుకుని తనిఖీలు చేయాలన్నారు. తిరుమల ఘాట్ రోడ్డులో కొండ మీదుకు వెళ్ళి మార్గంలో 3 సిసి కెమెరాలు.. కొండ దిగుతున్న మార్గంలో 3 సిసి కెమెరాలు ఏర్పాటు చేసి నిత్యం వాహనాలను పరిశీలిస్తున్నామన్నారు. తిరుమలలో పని చేస్తున్న నిర్మాణంలో ఉన్న కూలీలను పోలీసు సిబ్బంది, విజిలెన్స్ సిబ్బంది నిరంతరంగా తనిఖీ చేయాలని. ఇదిలా ఉంటే ఒక జిల్లాకు మరొక జిల్లాకి సమాచారం బాగుండాలన్నారు. ఇలా జిల్లాల మధ్య సమాచారం ఉంటే నేరస్తులను పట్టుకోవడంతో పాటు వారి కదలికలపై నిఘా పెట్టి నేరస్థులని పట్టుకోవడం సులభంగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్క సిబ్బంది నేరస్థులు షెల్టర్ జోన్స్ ఏర్పాటుపై ప్రత్యేక నిఘా ఏర్పాటు

మిగతా 8లో

## పట్టపగలే హత్య

**పాకాల, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గంలోని పాకాల మండలం దామలచెరువు గ్రామంలో పట్టపగలు ఒక వ్యక్తి హత్యకు గురికావటం కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. దామలచెరువు గ్రామానికి చెందిన వేణుగోపాల శెట్టి కుమారుడు ఎస్.అశోక్ కుమార్(52) గురువారం ఉదయం సుమారు 9:30 గంటలకు హత్యకు గురయ్యాడు. అశోక్ కుమార్ కు మెడికల్ షాప్‌తో పాటు మామిడి

మిగతా 2లో



## కిషోరి వికాసం సమ్మర్ క్యాంపెయిన్ జయప్రదం చేయండి

**చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** కిషోరి వికాసం సమ్మర్ క్యాంపెయిన్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆవిష్కరించారు. గురువారం జిల్లా సచివాలయం నందు జిల్లా కలెక్టర్ కిషోరి వికాసం సమ్మర్ క్యాంపెయిన్ పోస్టర్‌ను ఐసిడిఎస్ ప్రాజెక్టుడైరెక్టర్ వెంకటేశ్వరితో కలిసి ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక సమ్మర్ క్యాంపెయిన్ గ్రామ, వార్డు స్థాయిలో కిషోరి బాలికల సాధికారత కొరకు రూపొందించ బడిందని, విద్య యొక్క ప్రాముఖ్యత, ఋతుస్రావ ఆరోగ్యం వ్యక్తగత పరిశుభ్రత, పోషకాహారం, ఉన్నత విద్య కెరీర్ మార్గ దర్శనం, బాల్య వివాహాల వలన కలిగే దుష్ప్రభావాలు, సైబర్ భద్రత, చైల్డ్ హెల్ప్ లైన్ సేవల వినియోగం, స్వీయ రక్షణ, ఆర్థిక నిర్వహణ, నాయకత్వం నిర్ణయాధికారం, లింగ వివక్ష , పునరుత్పత్తి ఆరోగ్యం, శారీరక వ్యాయామం, యోగా వంటి పలు అంశాలపై వారికి వేసవి సెలవులలో అంగన్వాడి, సచివాలయ కేంద్ర పరిధిలో షెడ్యూల్

మిగతా 2లో



## ప్రధాని సభకు ప్రజలు వెళ్ళుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి

(మొదటిపేజీ తరువాయి)

ప్రతి వాహనానికి ఒక పాయింట్ పర్సన్, అలాగే ప్రతి వాహనానికి ఇద్దరు డ్రైవర్లు ఉండేలా చూడాలని అన్నారు. బస్సులు ఏర్పాటు రీజనల్ మేనేజర్ ప్రజా రవాణా శాఖ, జిల్లా రవాణా శాఖ అధికారి సమన్వయంతో పని చేయాలని సూచించారు. గురువారం రాత్రి బస్సులు బయలుదేరాలని ఉదయం అల్పాహారం సమావేశానంతరం రాత్రి తిరిగి తిరుపతి జిల్లాకు చేరేవరకు వారికి భోజన త్రాగునీరు తదితర ఏర్పాట్లు ఉంటాయని సమన్వయం చేయాలని తెలిపారు. ఈ టెలి కాన్ఫరెన్స్ నందు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు, రెవెన్యూ, మండల అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తు

**గూడూరు, మేజర్‌న్యూస్:** 2025-26 విద్య సంవత్సరానికి గూడూరులోని ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల బాలికల పాఠశాల(ఇంగ్లీష్ మీడియం)కు ప్రవేశ దరఖాస్తు షెడ్యూలు విడుదలచేసినట్లు ప్రిన్సిపల్ మేరీ ప్రియాత తెలియజేశారు. దీని ప్రవేశం కొరకు కేవలం ఎస్టి యానాది, ఎరుకల కులములకు చెందిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని అని తెలిపారు. పాఠశాలలో ఉన్న ఖాళీలు కన్నా ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు వచ్చిన యడల అభ్యర్థుల ఎంపికను ఐటీడీఏ డిటిడబ్ల్యూఏ ప్రాజెక్టు అధికారి సమక్షంలో లాటరీ పద్ధతిలో జరుగునని ఆమె తెలిపారు.



## ధ్వజారోహణంతో ప్రారంభమైన అగస్తీశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నారాయణవనం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయానికి





అనుబంధంగా ఉన్నమరగదవల్లీ సమేత అగస్తీశ్వరస్వామివారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ఉదయం ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఉదయం 7.30 నుండి 9గంటల మధ్య వృషభ లగ్నంలో ధ్వజారోహణం నిర్వహించారు. రాత్రి 7.30 గంటలకు చంద్రప్రభ వాహనంపై అగస్తీశ్వరస్వామి భక్తులకు దర్శనమివ్వనున్నారు. ప్రతిరోజూ ఉదయం 10 నుండి 11 గంటల మధ్య స్వామివారి ఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం నిర్వహించనున్నారు. ప్రతి రోజు రాత్రి 7.30 గంటలకు స్వామివారు వాహనసేవపై విహరించనున్నారు. మే 2వ తేదీ సింహ వాహనం, మే 3న హంస వాహనం, మే 4న శేషవాహనం, మే 5న నంది వాహనం, మే 6న గజవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. మే 7న రథోత్సవం కన్నులపండువగా జరుగనుంది. మే 8న రాత్రి 7 గంటలకు కల్యాణోత్సవం, అనంతరం అశ్వవాహన సేవ జరుగనున్నాయి. రూ.500/- చెల్లించి కల్యాణోత్సవంలో పాల్గొనే గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, ఒక లడ్డూ, ఒక అప్పం, అన్నప్రసాదాలను బహుమానంగా అందజేస్తారు. మే 9న ఉదయం 9 గంటలకు శ్రీ నటరాజస్వామివారికి అభిషేకం, వీధి ఉత్సవం జరుగనుంది. రాత్రి 7 గంటలకు రావణేశ్వర వాహనంపై అగస్తీశ్వరస్వామి దర్శనమిస్తారు. మే 10న ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కైలాసకోనలో త్రిశూలస్నానం ఘనంగా నిర్వహించనున్నారు. అదే రోజు రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజూ కోలాటం, ఆధ్యాత్మిక, భక్తిసంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగరాజు, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఈస్ట్ డిఎస్పీని సన్మానించిన సింగంశెట్టి సుబ్బరామయ్య

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఇటీవల తిరుపతి ఈస్ట్ డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన భక్తవత్సలం ను గురువారం ఆయన కార్యాల యంలో రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్క రించి శుభాకాంక్షలు తెలిపారు. డీఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన వారిలో సుబ్బరామయ్యతో పాటు గుండాల గోపీనాథ్ మనీ అర్జునయ్య ఉన్నారు.



## ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు

**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని మేడే సందర్భంగా జెండా ఆవిష్కరించారు. కార్మిక సంఘం అధ్యక్షుడు పురుషోత్తంనాయుడు మాట్లాడుతూ కార్మికుల దినోత్సవ వేడుకలు మన మండలంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్ర మంలో యూనియన్ లీడర్ చిట్టిబాబు సభ్యులు రాజా సౌకత్. ఉమేష్, ఢిల్లీ బాబు, రసూల్ విజయ్, చంద్రబాబు పాల్గొన్నారు.



# కిశోరి వికాసం సమ్మర్ క్యాంపెయిన్ జయప్రదం చేయండి

(మొదటిపేజీ తరువాయి)

ప్రకారం శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తమ నియంత్రణలో పనిచేసే ఫీల్డ్ స్థాయి సిబ్బందికి అవసరమైన సూచనలు జారీ చేయాలని, కిషోర్ వికాసం సమ్మర్ క్యాంపెయిన్ ను మే 2, 2025 నుండి జూన్ 10, 2025 వరకు విజయవంతంగా అమలు చేయడానికి కృషి చేయాలని, ఎం పీ డీ ఓలు మరియు మున్సిపల్ కమిషనర్లు, గ్రామ మరియు వార్డు స్థాయి బాలల సంక్షేమ మరియు సంరక్షణ కమిటీ సమావేశాలు మే 2, 2025న అన్ని సెక్రటేరియట్ లలో తప్పనిసరిగా నిర్వహించేలాగా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ, వార్డు స్థాయి వనరుల బృందం, మహిళా పోలీసు, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, వీ ఓ నాయకురాలు, సభ్యురాలు, విద్యా కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన క్యాలెండర్ ప్రకారం నిర్దేశిత రోజున ఆయా అంశాల మీద సంబందిత రిసోర్స్ పర్సన్ ద్వారా అవగాహనా తరగతులు నిర్వహిస్తారని, ఇందుకు సంబంధించి మహిళా పోలీసులు సదరు కమిటీకి మెంబర్ కన్వీనర్ గా ప్రధాన భూమిక పోషిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణా అధికారి సుబ్రమణ్యం,లీగల్ ఆఫీసర్ వెంకటేశ, ప్రొటెక్షన్ అధికారులు శివ, రాధ తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలే హత్య

(మొదటిపేజీ తరువాయి)

కాయల వ్యాపారం కూడా ఉంది.మృతుడి భార్య నర్సుగా పని చేస్తూవుంది. భార్యను ఆసుపత్రిలో దించి తిరిగి ద్విచక్ర వాహనంలో వస్తరీవున్న నేపథ్యంలో దుండగులు రాయితో కొట్టి కింద పడవేసారు. విచక్షణా రహితంగా కత్తులతో పొడిచి హత్య చేసారు. హత్య చేసిన అనంతరం మృతుని ఒంటిపై ఉన్న బంగారాన్ని దుండగులు అపహరించుకుని పోయారు. ఘటనపై పాకాల సీఐ యం.సుదర్శన ప్రసాద్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. హత్య జరిగిన తీరును పరిశీలించారు. మృతదేహం వద్ద ఏవైనా ఆధారాలు దొరుకుతాయేమోని పరిశీలించారు. కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. హత్యకు కారణమైన అంశాలను తెలుసుకునేందుకు పోలీసులు వివిధ కోణాలలో విచారణ కొనసాగిస్తున్నారు.

## వేసవి ఉపశమనానికి మజ్జిగ పంపిణి

సూళ్లూరుపేట రూరల్, మేజర్ న్యూస్: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో ని కోళ్ళ మిట్ట శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి వారి ధ్యాన మందిర ఆలయ కమిటీ ఆధుర్యంలో సోమవారం నుంచి ఉచితంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆకుతోట రమేష్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని వెంకయ్య స్వామి ఆలయ కమిటీ వారు నెల రోజు ల పాటు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు మేడా సాయి. కొండల రావు, వెంకట స్వామి, ఆలీ. దాము. మునిరాజ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## సిపిఎస్ ఉద్యోగులారా ఏకం కండి.. నినాదంతో చైతన్య యాత్ర

**తిరుపతి, ప్రెస్‌క్లబ్ మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని 35 లక్షల మంది సిపిఎస్ ఉద్యోగులను ద్వితీయ శ్రేణి ఉద్యోగులుగా మార్చే విధానాలను నిరసిస్తూ సిపిఎస్ ఉద్యోగులారా ఏకంకండి నినాదంతో చైతన్య యాత్రను ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చీర్ల కిరణ్ తెలిపారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ చైతన్య యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా 26జిల్లాలలో మూడు విడతలుగా నిర్వహించనున్నట్లు చెప్పారు. మొదటి విడతలో భాగంగా తిరుపతి చిత్తూరు అనంతపురం అన్నమయ్య, హిందూపురం, నంద్యాల కర్నూల్ జిల్లాల కలెక్టర్లను కలిసి తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వినతి పత్రం సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు పవన్, రామాంజనేయులు యాదవ్, రాజేశ్వరరావు, నరసింహ, లక్ష్మీపతి, ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.



## వాడ వాడలా మే డే వేడుకలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరులో మేడే సందర్భంగా అన్ని వర్గాల ప్రజలు కార్మికులు వాడవాడలా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సీ.ఐ.టీ.యు జిల్లా అధ్యక్షులు జి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ పని భద్రత లేక కార్మికులు నేటికీ అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక సంఘాలు మే 20వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. మున్సిపల్ కార్మికులు సంఘం, రైతు సంఘం,కౌలు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం, ముఠావర్కర్స్, మినీ లారీ వర్కర్స్, నాలుగు చక్రాల బండ్లు సంఘం, ఆశా, ఆటో కార్మికులు సంఘం, భవన నిర్మాణ సంఘం, నాయకులు ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు ప్రాంతీయ కార్యదర్శి జోగి.శివ కుమార్, సి.ఐ.టి.యు సీనియర్ నాయకులు టి. వెంకటరామిరెడ్డి, గూడూరు పట్టణ సి.ఐ.టి.యు నాయకులు బి.వి.రమణయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పుట్టా శంకరయ్య, సేలం శేఖరాచారి, గండికోట మధు, కెవిపిఎస్ నాయకులు అడపాల ప్రసాద్, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు బి.రమేష్,దారా కోటేశ్వర రావు, పి.పి.బి.ప్రభావతి, మురళి, రైల్వే స్టేషన్ ఆటో కార్మికుల ఆధ్వర్యంలో స్టేషన్ మాస్టర్ వెంకటేశ్వరరావు చేతుల మీదగా మజ్జిగ ప్యాకెట్లు ప్రయాణికులకు అందజేశారు. అలాగే పట్టణంలోని,ఆటో కార్మిక సంఘం నాయకులు ఆధ్వర్యంలో కుమ్మరి వీధి, మార్కెట్ సెంటర్,సాధుపేట ఆయా సెంటర్లలో మజ్జిగ, రసనా ప్యాకెట్లు ప్రజలకు, ప్రయాణికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.చిన్నా, బి.రమేష్, పెంచలయ్య,గోపి,ఎస్కే. మహబూబ్ బాషా, సంశుద్దిన్ శ్రీనివాసులు,పామంజి మణి, బి.చంద్రయ్య, బి.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**సిపిఐ ఆధ్వర్యంలో...** మేడే దినోత్సవ వేడుకలను గూడూరు పట్టణంలోని సీపీఐ, ఏఐటియుసి నాయకులు ఘనంగా నిర్వహించారు. గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయం ఎదుట సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ జెండాను ఆవిష్కరించారు. మే డే సందర్భంగా గూడూరు పట్టణంలోని మున్సిపాలిటీ , పాత బస్టాండ్ , 24 సొసైటీ కార్యాలయం పక్కన, బైపాస్ కూడలి , గాంధీ నగర్ , కోర్టు సెంటర్ తదితర ప్రాంతాల్లో సీపీఐ నాయకులు 11జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి జి. శశి కుమార్, రైతు సంఘం జిల్లా నాయకులు సి.వి.ఆర్ కుమార్ , ఏ.ఐ.టి.యు.సి నియోజక వర్గ కార్యదర్శి నారాయణ ,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాఘవులు, యాకోబు, ఏడుకొండలు, చిన్న కొండయ్య, వెంకట కృష్ణ, చంటి, శివ, భవన నిర్మాణ కార్మికులు రాజ, శ్రీను, వెంకటయ్య, ముఠా యూనియన్‌నాయకులు వెంకటయ్య, చెంచయ్య, ఆటో కార్మికులు విక్రమ్, రమేష్,దశయ్య, లక్ష్మమ్మ, కిష్టయ్య, గిరి, కార్తీక్, గోవిందు, గౌస్ బాషా, బైపాస్ ఆటో యూనియన్ కార్మికులు శ్రీనివాసులు, శ్రీనివాసులు, ఉమర్ భయ్, ప్రసాద్, సంధని, మల్లి, సురేష్, శివ మణి, రాజేష్ , వెంకటేశ్వర్లు, రవి, సురేంద్ర, ఉదయ్, విజయ్, అమర్నాథ్ , అంకయ్య, మోహన్, సీనీ, డానీయేల్, శ్రీనివాసులు, చిన్నారులుఅమృత, బాన్సీవిత్ పాల్గొన్నారు.

**మేడే సందర్భంగా భారీ అన్నదానం...** గూడూరు పట్టణంలోని జాతీయ రహదారి కూడలి వద్ద బై పాస్ ఆటో వర్కర్స్ యూనియన్, ఏ. ఐ.టి.యు.సి నియోజక వర్గ కార్యదర్శి నారాయణ, ఏఐటియు.సి బైపాస్ ఆటో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీనివాసులు, ఆధ్వర్యంలో చలివేంద్రం, భారీ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాలను గూడూర్ రూరల్ ఎస్సై మనోజ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, శశికుమార్ శివకుమార్, సివిఆర్‌కుమార్, పెద్ద సంఖ్యలో ఆటో కార్మికులు పాల్గన్నారు.



## ఆదర్శ పాఠశాల ఆరవ తరగతి ప్రవేశాలు

**కేవిబి.పురం, మేజర్‌న్యూస్:** ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశానికై న నిర్వహించిన ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలను ప్రభుత్వము విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ పి మోహన్ రెడ్డి తెలిపారు. ఈ ఫలితాలను పాఠశాల నోటీసు బోర్డులు ప్రచురించినట్లు తెలిపారు. ఈ ఫలితాలను విద్యార్థుల తల్లిదండ్రులు సరిచూసుకోవలసినదిగా కోరారు. త్వరలోనే జిల్లా అధికారుల ఆమోదంతో అడ్మిషన్ల ప్రక్రియను ప్రారంభిస్తామని పాఠశాల ప్రిన్సిపాల్ పి.మోహన్ రెడ్డి తెలిపారు.

## ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.17లక్షలు విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** హైదరాబాద్‌కు చెందిన వారాహి చలనచిత్రం వ్యవస్థాపకుడు, సినీ నిర్మాత సాయి కొరపాటి ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు గురువారం రూ.17లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు. ఈ విరాళాన్ని భక్తులకు మధ్యాహ్నం భోజనం వడ్డించేందుకు ఉపయోగించాలని దాత కోరారు.



## ఎన్టీఆర్ వెంకయ్య పెళ్లిలో సత్యవేడు చంద్రుడు సందడి

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా వరదయ్యపాళెం మండలం చెన్నవారిపాళెంకు చెందిన తెదేపా యువ అభిమాని, కార్యకర్త, ఎన్టీఆర్ వెంకయ్య వివాహ వేడుకలో నియోజకవర్గ పరిశీలకులు చంద్రశేఖర్ నాయుడు పాల్గొని సందడి చేశారు. యువ జంటను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు స్థానిక తెదేపా నేతలు, యువత, మీడియా మిత్రులు వివాహ వేడుకలో పాల్గొన్నారు. ఈ వివాహ వేడుకకు ఆర్ ఆర్ కళ్యాణ మండపం వేదిక కాగా సత్యవేడు చంద్రుడు రాకతో పండుగ వాతావరణం, సందడి నెలకొన్నది. ఈ కార్యక్రమంలో అభిమానులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



## ఘనంగా మేడే వేడుకలు

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా చిట్టమూరులో మేడే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. సిఐటియు కొత్తగుంట ఆటో యూనియన్ ఆధ్వర్యంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు, కార్మికులు కొత్తగుంట కూడలిలో సిఐటియు జెండాను ఆవిష్కరించి, భారీ కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. ప్రపంచ కార్మికులారా వర్ధిల్లాలి, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలంటూ నినదించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెదేపా చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్‌నాయుడు, ఎస్ఐ చిన్న బలరామయ్య, గూడూరు సిఐటియు యూనియన్ బాధ్యులు శ్రీనివాసులు పలువురు మాట్లా డుతూ కార్మికుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు పఠాన్ రసూల్ ఖాన్, అచ్చయ్య పాల్గొన్నారు.



## మేడే అమరులు స్ఫూర్తితో ఐక్య పోరాటాలు

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి జనమాల గురవయ్య ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 19వశతాబ్దంలో యునైటెడ్ స్టేట్స్‌లో కార్మికులు హక్కులు కోసం, 8 గంటలు పనిదినం కోసం కార్మిక ఉద్యమం నుండి అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం ఉద్భవించడంతో, మేడే కొత్త అర్థాన్ని సంతరించుకుందన్నారు. శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ యూనియన్, ఆటో అంబులెన్స్ యూనియన్, జయ రామరావు వీధి మున్సిపల్ యూనియన్, సివిల్ సప్లై గోడం. ఊరందూరు ఆటో స్టాండ్, కరెంట్ఎంప్లాయిస్ యూనియన్, హాస్పిటల్ ఎంప్లాయిస్ యూని యన్‌లు మేడే సందర్భంగా జండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ కార్యదర్శి రొద్ద గోపి. ఏఐటీయూసీ అధ్యక్షులు మురళి. ప్రజానాట్యమండలి నియోజకవర్గం అధ్యక్షులు చారుశీల, ప్రజానాట్యమండలి నియోజకవర్గ కార్యదర్శి గురవయ్య. ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి ముని చందు, అయ్యప్ప శ్రీధర్ పాల్గొన్నారు.



## మున్సిపల్ మేనేజర్‌గా ఉరుకుందమ్మ

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట మున్సిపల్ మేనేజర్ ఎం.ఉరుకుందమ్మ గురువారం బాధ్యతలు స్వీకరించారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మున్సిపాలిటీలో సీనియర్ అసిస్టెంట్గా పని చేస్తున్న ఈమెకు అధికారులు రెండు రోజుల క్రితం గ్రేడ్-3 మేనేజర్‌గా పదోన్నతి కల్పిస్తూ నాయుడుపేటకు బదిలీ చేశారు. ఈమె 2006వ సంవత్సరంలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగంలో చేరి కర్నూలు జిల్లా ఆదోని మున్సిపాలిటీలో 2013 దాకా పని చేశారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతిపై ఎమ్మిగనూరులో రెండు సార్లు, ఆదోని మున్సిపాలిటీలో ఒకసారి పని చేశారు. ప్రస్తుతం మేనేజర్‌గా పదోన్నతి లభించగా నాయుడుపేటలో మొదటి పోస్టింగ్‌లో చేరారు.



## ఏడవ తరగతి చదువుతున్న బాలికకు బలవంతపు వివాహం

**వివాహం ఇష్టం లేక ఉపాధ్యాయుల వద్దకు వచ్చి కన్నీళ్లు పెట్టుకున్న విద్యార్థిని**

**కోట, మేజర్‌న్యూస్:** వేసవి సెలవులకు ఇంటికి వెళ్లిన బాలికకు తల్లిదండ్రులు పెళ్లి కుదిర్చేశారు. మరో రోజు తానే పెళ్లి జరిపి భర్త వెంట పంపించారు. 30ఏళ్ల వయస్సున్న వ్యక్తికి 7వ తరగతి బాలికను ఇచ్చి పెళ్లి చేశారు. మానసికంగా తట్టుకోలేని బాలిక, కాపురం చేయలేనని స్పష్టంగా చెప్పి మళ్లీ పుట్టింటికి వచ్చేసింది. తల్లిదండ్రులు ఎంత చెప్పినా వినకపోవడంతో గుండెల నిండా బాధతో కోటలోని తాను చదువుకున్న గురుకుల పాఠశాలకు చేరుకుని టీచర్ల ఎదుట కన్నీరుతో నన్ను కాపాడండని వివాహం చేసుకున్న బాలిక వేడుకుంది. టీచర్లు వెంటనే అధికారులకు, పోలీసులకు సమాచారం అందించగా ఘటనపై స్పందించిన ఐసీడీఎస్ సీడీపీఓ మునికుమారి, సూపర్వైజర్ కవితలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే బాలికను రక్షణకు తరలించారు. ప్రస్తుతం ఆ బాలిక ను సంరక్షణ నిమిత్తం నెల్లూరు బాలసదన్‌లో చేర్చారు.



## 5242 మందికి పెన్షన్ల పంపిణీ: ఎంపీడీఓ

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలో మే నెల ఒకటవ తారీఖున ప్రభుత్వ రెండు కోట్ల 22లక్షల, 99 వేల రూపాయలు 5242 వృద్ధులకు, వితంతులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు పంపిణీ చేయడం జరిగిందని ఎంపీడీఓ శ్రీనివాసులు అన్నారు. వాకాడు గ్రామ పంచాయతీ గొల్లపాలెం గ్రామంలోని ఎంపీడీఓ శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ నాయకులు సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా వితంతుకు 4000 రూపాయలు పెన్షన్ పంపిణీ చేశారు. ఎంపీడీఓ శ్రీనివాసులు మాట్లాడుతూ మండలం లోని 5242 మంది పెన్షన్ తీసుకుంటున్నారని, మే ఒకటవ తారీఖున ఉదయం 7 గంటల నుండి 4950 మందికి పెన్షన్ అందజేశామని అన్నారు. మిగిలిన వారికి రాత్రి సమయంలో కానీ, మే రెండవ తారీకు ఉదయం గాని పెన్షన్ పూర్తి చేస్తామన్నారు. టిడిపి నాయకుడు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తూ న్నారనారు. గూడూరు స్థానిక శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ ఆదేశాలు మేరకు గూడూరు నియోజకవర్గం లో పెన్షన్ కార్యక్రమం విజయవంతంగా జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ మౌనిక, మహిళా పోలీస్ అమూల్య, సిబ్బంది తదితరులున్నారు.



## విద్యుత్ షాక్ సర్క్యూట్‌తో మామిడి తోట, టేకు చెట్లు దగ్ధం

**కేవిబి.పురం, మేజర్‌న్యూస్:**

విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో మామిడి తోటలో మామిడి చెట్లు, టేకు చెట్లు అగ్ని ప్రమాదం. శ్రీకాళహస్తి ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను అదుపులోకి తీసుకు వచ్చే సమయానికి సుమారు మూడు లక్షల ఆస్తి నష్టం జరిగిపోయింది. మండలంలోని కోనూరు గ్రామస్తులు కుమార్ చింత కిరణ్ యాదవ్లకు సంబంధించిన సెటిల్మెంట్ భూమిలో మామిడి తోట ఉంది సుమారు మూడు ఎకరాల్లో మామిడి తోటను సాగు చేస్తున్నారు అందులో టేకు చెట్లు మామిడి చెట్లు సాగులో ఉన్నాయి. తోటలోనే వ్యవసాయ విద్యుత్ మోటార్ సరఫరాకు లైన్ వెళ్లావుంది ఆ లైన్ రాపిడి వల్ల మంటలు చెలరేగి తోటలో ఉన్న మామిడి చెట్లు, టేకు చెట్లు అగ్నికి ఆహుతయ్యాయి. రవికిరణ్ యాదవ్ రైతులకు సంబంధించిన విద్యుత్ మోటార్లు విద్యుత్ సాగు మోటార్లు కూడా కాలిపోయాయి. సుమారు మూడు లక్షల రూపాయలు నష్టం జరిగి ఉంటుందని రైతులు రవికుమార్ తెలిపారు .రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మామిడి తోట కాలిపోయినందుకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని ఆయన విలేకరులకు తెలియజేశారు. ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని ఆయన కోరారు.

## ఈతకెళ్ళి యువకుడు మృతి

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని పల్లంపర్తిలో ఓ యువకుడు ఈతకు వెళ్లి మృతి చెందాడు. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన మేరకు వివరాలిల మేరకు వ్యవసాయం పనులు చేసు కుంటూ జీవనం సాగించే భట్టా మస్తాన్, రాజేశ్వరిల కుమారుడు భట్టా నవీన్ (20) గురువారం మధ్యాహ్నం మిత్రులతో కలిసి గ్రామ సమీపంలోని చెరువు కుంటలోకి ఈతకు వెళ్లాడు. అక్కడ లోతు ఎక్కువ ఉన్న ప్రాంతంలోకి వెళ్లి ప్రమాద వశాత్తూ మునిగిపోయా డు. మిత్రులు గ్రామంలోకి వచ్చి కుటుంబ సభ్యులకు విషయం తెలిపారు.వెంటనే వారు గ్రామస్థులతో వచ్చి గుంటలో రెండు గంటలసేపు గాలించి బయటికి తీశారు.అయితే అప్పటికే అతను మృతి చెందాడు. ఐటిఐ చదివిన నవీన్ శ్రీసిటీలో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నట్లు కొందరు తెలిపారు. తమను పోషిస్తాడు అనుకున్న కుమారుడు విగత జీవిగా పడి ఉండడాన్ని చూసి తల్లి దండ్రులు, బంధువులు బోరును విలపించారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ చిన్న బలరామయ్య సంఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



## ఎ.రంగంపేటలో వైభవంగా గంగమ్మ తల్లి జాతర

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మండలం ఎ.రంగంపేట గ్రామంలో వైభవంగా గంగ జాతర వేడుకలు జరిగాయి. ఈ జాతర కార్యక్రమానికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు డి.సి.ఎం.ఎస్ చైర్మన్ పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, ఎంఎంసి చైర్మన్ గౌస్ బాషా, క్లస్టర్ ఇంచార్జ్ ఏజీ పల్లి బాల, సక్కూరు ధనంజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పులివర్తి వినీల్ గ్రామస్థులను పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. తలకు పాగాగట్టి ఎగువ వూరు నడివీధి గంగమ్మ తల్లి, దిగువ వూరిలోని దొడ్డి గంగమ్మ తల్లులకు సారెలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పెద్దలు వినీల్ తీసుకొచ్చిన సారెలను అమ్మవారికి సమర్పించి పూజలు నిర్వహించి, ఆయనను సత్కరించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.



# పౌల్ట్రీ రంగం ద్వారా ఉపాధి కల్పనకు చర్యలు చేపట్టండి

## - చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లాలో రైతులు వ్యవసాయ రంగంతో పాటు పాడి పరిశ్రమ, పౌల్ట్రీ రంగాలలో ఉన్న ఉపాధి అవకాశాలను వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పశుసంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరం నందు జిల్లా కలెక్టర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఆరిఫ్‌తో కలిసి పౌల్ట్రీ రంగంలో ఉపాధి అవకాశాల నిమిత్తం ఆసక్తి ఉన్న రైతులతో జిల్లా కలెక్టర్ సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంతో పాటు పాడి పరిశ్రమ, పౌల్ట్రీ రంగాల ద్వారా ఉన్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసు కునేందుకు కృషి చేయాలన్నారు. పౌల్ట్రీ రంగంలో ఆసక్తి ఉన్న రైతులకు నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ సహకారం తో ముందుగా పౌల్ట్రీ రంగంలో విజయవంతమైన రైతులతో తగు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ రంగంలో ఆసక్తి ఉన్న రైతులకు పౌల్ట్రీ ఏర్పాటుకు అవసరమైన ఆర్థిక సాయం నిమిత్తం బ్యాంకర్లతో సమావేశం నిర్వహించి ఆర్థిక సాయం అందించేందుకు చర్యలు చేపడతామని ఇందుకు అవసరమైన డిపిఆర్ లను రైతులు సిద్ధం చేసుకోవాలని సూచించారు. పశుసంవర్ధక శాఖ ఏడిల ద్వారా వారి పరిధిలో ఉన్న రైతుల్లో పాడి పరిశ్రమ పౌల్ట్రీ రంగంలో ఆసక్తి ఉన్న రైతుల జాబితాను సిద్ధం చేయాలని అందుకు అనుగుణంగా అవసరమైన ఆర్థిక సాయం అంశంపై బ్యాంకులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఇందుకు జిల్లాస్థాయిలో ఒక కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు ..కమిటీకి సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి అందజేయాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ ఈసీ మెంబర్ రమేష్ మాట్లాడుతూ పౌల్ట్రీ రంగంలో ఆసక్తి ఉన్న రైతులు మాత్రమే ఈ రంగంలో రాణించగలరని వారికి అవసరమైన పూర్తి సహాయ సహకారాలను మా సంస్థ ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎన్ ఈ సి జోనల్ చైర్మన్ శ్రీనివాసులు నాయుడు, యాదమరి బంగారు పాల్యం మండలాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.



# వైభవంగా పార్వతీ సమేత జలకంఠేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ

## - మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళీమోహన్

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండలంలోని మొగిలి దేవరకొండలో వెలసిన స్వయంభు శ్రీ పార్వతీ సమేత జలకంఠేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం వైభవంగా జరుగుతున్నాయి. ఈ మహోత్సవానికి "పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్ , ముఖ్య అతిథిగా హాజరై స్వామి, అమ్మవారిని దర్శించి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం ఆలయంలో నిర్వహించి హెూమాలు, ప్రత్యేక పూజాది కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పూతలపట్టు నియోజకవర్గం ప్రజలందరికి స్వయంభు శ్రీ పార్వతీ సమేత జలకంఠేశ్వర స్వామి వారి కృప, అనుగ్రహం లభించి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ప్రార్థించినట్లు తెలిపారు. దేవరకొండ జలకంఠేశ్వర స్వామి వారి ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, మొగిలి దేవరకొండ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బంగారుపాళ్యం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు, మాజీ ఎంపీపీ శ్రీమతి సుచిత్ర జయప్రకాష్, మండల ప్రధాన కార్యదర్శి జనార్థన్ గౌడ్, క్లస్టర్ ఇంఛార్జ్ ఎన్.పి.ధరణీ నాయుడు, హేమచంద్ర నాయుడు, లోకనాథ్ నాయుడు, మండల నాయకులు పాల్గొన్నారు.



# పరిశ్రమల స్థాపనకు కోసలనగరం అనుకూలం

## -ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

**నగరి మేజర్‌న్యూస్:** నియోజకవర్గం విజయపురం మండలం కోసలనగరం (ఏ పి ఐ ఇ సి)ఇండస్ట్రియల్ పార్క్ పరిశ్రమల ఏర్పాటు కు అన్నివిధాలా అనుకూలం అని, పరిశ్రమల ఏర్పాటుకు ముందుకువచ్చే పారిశ్రామిక ఔత్సాహికులకు ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. గురువారం కోసలనగరం ఇండస్ట్రీయల్ పార్క్ ప్రాంతంలో పారిశ్రామిక ఔత్సాహికులతో ఎమ్మెల్యే సమావేశం అయ్యారు.



# కూటమి ప్రభుత్వంలో లబ్ధిదారులకు సకాలంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ అందజేత

## - టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంలో లబ్ధిదారులకు సకాలంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ అందజేయడం జరుగుతుందని చిత్తూరు జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు గురువారం పూతలపట్టు నియోజకవర్గం బంగారు పాళ్యం మండలం తుంబ గ్రామ పంచాయతీ ఎస్సీ కాలనీ నందు సచివాలయ ప్రభుత్వ సిబ్బందితో కలిసి అవ్వ తాతలకు, వితంతువులకు దివ్యాంగులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ డబ్బులు పంపిణీ కార్యక్రమంలో టీడీపీ చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పెన్షన్ డబ్బులు ప్రతి నెల పెన్షన్ లబ్ధిదారులకు సక్రమంగా అందుతుదా లేదా అని లబ్ధిదారులని అడిగి తెలుసుకొని లబ్ధిదారులతో మాట్లాడుతూ ఒక నెలలో ఏదైనా పనిమీద బయట వెళ్లిన అనారోగ్యంతో



హాస్పిటల్ లో ఉన్న రెండు నెలలు తీసుకోకపోయినా మూడు నెలలు కలిపి 4,000 ఇస్తున్న పెన్షన్ ని 12 వేల రూపాయలు, 6,000 ఇస్తున్న పెన్షన్ 18,000 గా మూడోనెలతో కలిపి తీసుకుని సదుపాయం కూడా ప్రభుత్వం కల్పించిందని అవ్వ తాతలు, వితంతువులు, దివ్యాంగులైన వారందరికీ ఆనందంగా జీవించడానికి ఒక భరోసా, కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మీ అందరి శుభ ఆశీస్సులు దీవెనలు ఎల్లవేళలా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ కార్యదర్శి బొజ్జయ్య, మండల బీసీ సెల్ ఉపాధ్యక్షుడు దామోదరం, పంచాయతీ కార్యదర్శి గౌరీ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఏఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన నాగమణి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** సాదారణ బదిలీల్లో బాగంగా అలిపిరి పోలీస్టేషన్‌లో పనిచేస్తున్న మహిళా ఏఎస్ఐ చంద్రగిరికి బదిలీపై వచ్చారు. గతంలో చంద్రగిరిలో కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, మహిళా ఎ ఎస్ ఐ గా సుమారు 7 సంవత్సరాలు పనిచేసిన నాగమణి అలిపిరికి బదిలీపై వెళ్లి అక్కడ 6 సంవత్సరాలు విధులు నిర్వహించారు. తిరిగి చంద్రగిరి స్టేషన్‌కు బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ చంద్రగిరిలో తనకున్న అనుభవంతోపై అధికారుల ఆదేశాలు అనుసరిస్తూ మండలంలో శాంతి భద్రతలు కాపాడుతానన్నారు. ముఖ్యంగా బాలికలు, మహిళల రక్షణకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.



# ఆర్థిక స్వయం సమృద్ధి కోసమే మహిళలకు టైలరింగ్‌లో శిక్షణ

## కుట్టు మిషన్ల శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిమూలం

**సత్యవేడు, మేజర్ న్యూస్:** ఆర్థిక స్వయం సమృద్ధి కోసమే మహిళలకు టైలరింగ్లో శిక్షణ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించినట్లు తిరుపతి జిల్లా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చెప్పారు. గురువారం స్థానిక శ్రీశక్తి భవనంలో ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా టిడిపి మాజీ మండలాధ్యక్షుడు పరమశివం, వెలుగు ఏపీఎం డాక్టర్ డాంగే యాదవ్, మండల పరిషత్ ఇంజనీర్ ఇబ్రహీంఖాన్,కుట్టు మిషన్ల శిక్షణ జిల్లా కోఆర్డినేటర్లు పద్మ,సుమతి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ పేదరికం పోగొట్టి మహిళల జీవన నాణ్యతను పెంపొందించడానికి టైలరింగ్ శిక్షణ దోహదపడుతుందన్నారు. ఇది ఎక్కువ ఆదాయం సంపాదించడంతోపాటు మహిళల ఆర్థిక స్వతంత్రతకు బాటలు వేస్తుంది అన్నారు. దీంతోపాటు మహిళలు వారి తల్లిదండ్రులు భర్తపై ఆధారపడకుండా కుటుంబ అవసరాలను తీర్చడంలో సహాయపడుతుందన్నారు. కుట్టు మిషన్ శిక్షణ జిల్లా కోఆర్డినేటర్ పద్మ మాట్లాడుతూ మూడు నెలలపాటు టైలరింగ్ శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. ఇందులో 80 రోజులు శిక్షణకు వచ్చిన వారికే ఉచితంగా కుట్టు మిషన్ ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. నియోజకవర్గంలో సత్యవేడు, వరదయ్యపాలెం, నారాయణవనం మండలాల్లో టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. అంతకు మునుపు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, స్థానిక టిడిపి నేతలతో కలిసి కుట్టు మిషన్ శిక్షణ కేంద్రానికి రిబ్బన్ కట్ చేశారు. అనంతరం జ్యోతిని వెలిగించి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదనంతరం కుట్టు మిషన్లో కూర్చొని కుట్లు వేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మురళి( చికెన్ చిన్న),శశిమోహన్ నాయుడు,జడేరిబాబు,శివానందం అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రమణ, పంచాయతీరాజ్ విస్తరణాధికారి తరుణాక్ష రెడ్డి, వెలుగు సిసి శివకుమార్,ఉపాధి ఏపీవో విజయ భాస్కర్,రెవిన్యూ ఆర్ఐ సురేష్,కుట్టు మిషన్ శిక్షకులు రాజారాణి,పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# పోలీస్ క్వార్టర్స్ కాలనీలో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సత్యవేడు, మేజర్ న్యూస్:** పట్టణంలోని పోలీస్ క్వార్టర్స్ కాలనీలో పలువురు లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పింఛన్లు పంపిణీ చేశారు. గురువారం ఉదయం ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రటరీ మునిరవికుమార్ పర్యవేక్షణలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పింఛన్ల సొమ్మును అందించారు. టిడిపి మాజీ మండల అధ్యక్షుడు పరమశివంతో కలిసి ఆయన 18 మందికి పింఛన్ల సొమ్ము అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులు,ప్రత్యేక ప్రతిభావంతులు సమాజంలో గౌరవప్రదంగా జీవించడానికి సామాజిక భద్రత పింఛను పథకము అమలు చేస్తున్నామన్నారు. దేశంలో మరి ఏ రాష్ట్రంలో కూడా ఇంత సొమ్ము అందిస్తున్న దాఖలాలు లేవు అన్నారు. ప్రతి నెల ఒకటో తేదీ వచ్చిందంటే 4000 రూపాయలు పింఛన్ సొమ్మును లబ్ధిదారులకు అందిస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## ఏపీ పుణ్యక్షేత్రాల్లో భద్రతా లోపాలపై
# కేంద్ర హోం మంత్రికి ఎంపీ గురుమూర్తి ఫిర్యాదు



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని ముఖ్యమైన దేవాలయాల్లో పరిపాలనా లోపాలు, తరచూ జరుగుతున్న భద్రతా వైఫల్యాలపై వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని డా.మద్దిల గురుమూర్తి కేంద్ర హోం మంత్రి అమిత్ షాకి మరోసారి లేఖ రాశారు. విశాఖపట్నం జిల్లా సింహాచలం దేవాలయంలో చందనోత్సవం సందర్భంగా గోడ కూలి ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని గుర్చి ఆయనకి ఈ లేఖ ద్వారా ఫిర్యాదు చేశారు. గోడ నిర్మాణంలో సరైన ఇంజనీరింగ్ పద్ధతులు పాటించక పోవడం, నాణ్యత లేని మెటీరియల్ ఉపయోగించడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని ఎంపీ ఈ లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని పలు పుణ్యక్షేత్రాలలో ఇటీవల జరిగిన సంఘటనలని ఈ లేఖ ద్వారా ఆయన దృష్టికి తీసుకెళ్లారు. శ్రీకాకుళం జిల్లా శ్రీకూర్మంలోని శ్రీ కూర్మనాథ స్వామి ఆలయంలో భక్తులు పవిత్రంగా భావించే అరుదైన నక్షత్ర తాబేళ్ల అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించడం, పోస్టుమార్టం చేయకుండానే వీటి దహనం చేయడం చట్టాలను, సంప్రదాయాలను ఉల్లంఘించడమే అని తెలిపారు. తిరుమలలో భద్రతా వ్యవస్థ పూర్తిగా తలకిందులైందని, జనవరి 8న వైకుంఠ ద్వార దర్శన కౌంటర్ల క్యూ లైన్లలో జరిగిన దురదృష్టకరమైన తొక్కిసలాట తర్వాత కూడా టీటీడీ పరిపాలనలో ఎలాంటి మార్పు రాకపోవడం బాధాకరం అన్నారు. ఇటీవల కాలంలో మూడంచెల భద్రతా వ్యవస్థను దాటి ఒక భక్తుడు పాదరక్షలతో సింహ ద్వారం వరకు వెళ్లడం వ్యవస్థలోని లోపాలు కొట్టొచ్చినట్లు కనపడుతున్నాయని తెలిపారు. అలాగే టిటిడి గోశాలలో 100 కంటే ఎక్కువ గోవులు మరణించిన ఘటన గురించి ప్రస్తావిస్తూ గోశాల నిర్వహణలో నిర్లక్ష్యం, గోవులకి నాణ్యతలేని దాణా అందించడం, వైద్య సేవల లోపం, అజాగ్రత్త వెరసి గోవుల మరణానికి కారణమయ్యాయని ఇవన్నీ కూడా పాలనా విఫలమయింది అనేందుకు నిదర్శనాలని ఈ లేఖలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భద్రతా వైఫల్యాలపై వెంటనే ప్రత్యేక విచారణకు ఆదేశించాలని, బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షాకి విజ్ఞప్తి చేశారు. భక్తుల విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు, భద్రతను బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వ జోక్యం అవసరమని ఎంపీ కోరారు. భారత దేశం యొక్క ఆధ్యాత్మిక వారసత్వాన్ని రక్షించాల్సిన బాధ్యత అందరి మీద ఉందని ఈ సందర్భంగా ఎంపీ గురుమూర్తి తెలియజేశారు.



## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ఆర్టీసి బస్టాండ్ ను ఆనుకుని వెనుకవైపు తాళ్ళపాక లక్ష్మీనారాయణ ఆటో స్టాండ్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు బుధవారం ఉదయం ప్రారంభించారు. మే డే సందర్భంగా ఆటో డ్రైవర్స్ కు బట్టలను ఆయన పంపిణీ చేశారు. బస్టాండ్ వచ్చి వెళ్ళే ప్రయాణికులకు, స్థానికులకు ఎండాకాలం దాహార్తిని తీర్చేందుకు ఆటో యూనియన్ చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోషమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. నగరంలో మున్సిపల్ కార్పొరేషన్ తో సహా పలు స్వచ్ఛంద సంస్థలు చలివేంద్రాలు ఏర్పాటు చేశాయని ఆయన చెప్పారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఆయన కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్ళపాక దాము, ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు దేవరాజులు, దుగ్గాని జయరామ్, మల్లారపు దాము, డాక్టర్ కళ్యాణ్, తాళ్ళపాక చక్రి తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి చంద్రబాబు

- ఎమ్మెల్యే గురజాల ఆదేశాలతో ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ...
- ఏపీ బీసీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి, 32 వ డివిజన్ టీడీపి లీడర్ హేమావతి....

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** పెన్షనర్ల పాలిట ఆశాజ్యోతిగా తమ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఖ్యాతి ఘటించారని ఆయన మానస పుత్రికగా పేరుందిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఇండ్ల వద్దకే వెళ్లి అందిస్తున్నారు. ఆయన అడుగుజాడల్లో చిత్తూరు నియోజకవర్గ శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ ఆదేశాలతో నగర పాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్ పర్యవేక్షణలో ఇంటింటా పెన్షన్ పండుగను నిర్వహిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి, 32 వ డివిజన్ టిడిపి నాయకురాలు హేమావతి పేర్కొన్నారు. గురువారం 32 వ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో పెన్షన్లను సచివాలయ కార్యదర్శులతో కలిసి లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా హేమావతి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నత విజన్ ద్వారా రాష్ట్ర అభివృద్ధికి కంకణ బద్ధులై రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నారని అన్నారు. పార్టీలకు అతీతంగా రాష్ట్ర ప్రజలను ఆదుకునేందుకు అవసరమైన అన్ని సంక్షేమ పథకాలను అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళుతున్నారని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకారం రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వ లేని ప్రతిపక్షం హోదా లేకపోయినా వైకాపా నాయకులు అర్థరహితమైన ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ ను అందిపుచ్చుకున్న చిత్తూరు డైనమిక్ శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ నియోజకవర్గ పరిధిలో పెన్షన్లను అందుకుంటున్న లబ్ధిదారులకు ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందించాలని ఆదేశించడంతో ఆయన ఆదేశానుసారం పెన్షన్లను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందిస్తున్నామన్నారు. చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధి పై చిత్తూరు శాసనసభ్యులు అసెంబ్లీలో గలమెత్తి చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులను కేటాయించమని ప్రసంగించడం జరిగిందని గురజాల జగన్ మోహన్ కోరికను ప్రభుత్వం అంగీకరించి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో ఎంతో మంది శాసనసభ్యులు చిత్తూరు నియోజకవర్గాన్ని పాలించిన కనీసం నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి పై ప్రసంగించేందుకు ముందుకు రాలేకపోయారని కూడా తెలిపారు. 32 వ డివిజన్ పరిధిలో ప్రతినెల మొదటి రోజే 90% పెన్షన్లను లబ్ధిదారులకు అందిస్తున్నామన్నారు. ఈ పెన్షన్ల డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో వార్డ్ అడ్మిన్ కార్యదర్శి యోగేశ్వర్, మహిళ పోలీస్ తేజ వార్డు కార్యదర్శులు కిషోర్,మోహన్, రెడ్డి ప్రసాద్, కిషోర్, షాహినూర్, హారిక, దుర్గ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.





## పలమనేరులో న్యాయ విజ్ఞాన సదస్సు

**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమనేరు పట్టణంలోని మునిసిపల్ కార్యాలయము నందు మే డే సందర్భంగా జూనియర్ న్యాయమూర్తి లిఖిత సమావేశాన్ని నిర్వహించారు. మే డేను కార్మికులతో జరుపుకున్నారు. మునిసిపల్ కార్మికులు ఉదయం 4 గంటలకే పరిశుభ్రతలో ఉన్న శ్రద్ధ చాలా గొప్పది అని కొనియాడారు. వాళ్ళ విధులతో పాటు హక్కులు కూడా తెలుసుకోవాలన్నారు. అలాగే వారికి ఉన్న పాలసీల గురించి మునిసిపల్ కమీషనర్ రమణారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. మనం తిరిగే స్థలము, పీల్చుకొనే గాలి ఇంత స్వేచ్ఛగా మన యొక్క ఆరోగ్యాలు బాగుండడానికి కారణం మునిసిపల్ కార్మికులు అని వారి యొక్క సేవలను కొనియాడారు. అనంతరం కార్మికులతో కేక్ కట్ చేసి వారికి అల్పాహారం వడ్డించారు. అనంతరం పలమనేరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యల్. భాస్కర్ మాట్లాడుతూ.... యంత్రికయుగం రాకముందు మనిషి గంటల కొద్దీ పనిచేసేవారు. అదొక బానిస బతుకు అని తెలిపారు. 1886 మే 1న చాలా మంది కార్మికులు నాలుగు రోజులపాటు షికాగో లోని హే మార్కెట్ లో వేల మంది కార్మికులు పని గంటలు తగ్గించాలని పోరాటం చేశారు. ఈ పోరాటంలో చాలా మంది కార్మికులు పోలీస్ ల కాల్పులలో చనిపోయారు. తరువాత 1890 లో మే 1 న కార్మికులకు 8 గంటల పని వేళలను నిర్ధారించారని తెలిపారు. ఈ సమావేశంలో పలమనేరు మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ మునిరాజా, సీనియర్ న్యాయవాదులు లోకేష్, అరిఫుల్ల ఖాన్, సయ్యద్ మొహిద్దీన్, మునిసిపల్ కమీషనర్ వెంకటరమణ రెడ్డి, మునిసిపల్ కార్మికులు, న్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## హక్కులపై అవగాహన పెంచుకోవాలి

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ లేబర్ డే సందర్భంగా నాయుడుపేట లీగల్ సర్వీస్ కమిటీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవనంలో న్యాయ విజ్ఞాన చైతన్య సదస్సు నిర్వహించింది. కార్మికులు హక్కులపై అవగాహన పెంచుకుని చైతన్యం కావాలని నాయుడుపేట జూనియర్స్ సివిల్ జడ్జి పి. మీనాక్షి సుందరి సూచించారు. కార్మికులు సమాజాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికులకు ఉన్న హక్కులు గురించి తెలుసుకుని చైతన్యవంతం కావాలని కోరారు.. ఈ కార్యక్రమంలో నాయుడుపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆశ చెంచు కృష్ణయ్య కృష్ణయ్య నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ సీనియర్ న్యాయవాది సోమశేఖర్ సీనియర్ న్యాయవాది పార్థసారధి రెడ్డి ,సి కుమార్ ,జి వి ఎస్ కే కిషోర్ ,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు చాపల వెంకటేశ్వర్లు పి గంగా ప్రసాద్ ,ధారా రవి ,పరుశురాం, చిరంజీవి ,సుమన్ కె నిత్య మాధవి న్యాయవాది అంజయ్య , సునీల్ , ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** పట్టణం గుర్తు తెలియని మగ వ్యక్తి, వయస్సు సుమారు 30 నుండి 35, ఇతను శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం 2 వ గేట్ వద్ద చనిపోయాడు. ఇతను నలుపు రంగు లోయర్, బ్లూ లేత పచ్చ రంగు గడులు కలిగిన షర్ట్ ధరించి ఉన్నాడు. ఇతకి బేల్దారు పని వల్ల జీనం సాగిస్తున్నట్లు తెలుస్తువుంది. ఇతని ఆచూకీ తెలిసిన వారు శ్రీకాళహస్తి పోలీసులకు సమాచారం ఇవ్వాలని పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి గోపి ఒక ప్రకటనలో తెలిపారు.

# 8 గంటల పని విధానం అమలు కోసం మలిదశ పోరాటం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** 8 గంటల పని పోరాటం కొనసాగించాలని,లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్లకు మినిమం టైం స్కేల్ వర్తింపచేయడం కోసం మలిదశ పోరాటం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం "మే డే" ని పురస్కరించుకుని స్థానిక వెటర్నరీ యూనివర్సిటీ నందు అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ ,చీని నిమ్మ పరిశోధనా కేంద్రం, పెరుమాలపల్లి అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్, టూరిస్ట్ గైడ్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జయచంద్ర,ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి లక్ష్మి,ఆకాష్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జి.చినబాబు,సిపిఎం తిరుపతి రూరల్ కార్యదర్శి కె.సుమన్,కాంట్రాక్ట్ వర్కర్స్ అసోసియేషన్ జేఏసీ చైర్మన్ గండికోట నాగ వెంకటేష్,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి,టూరిస్ట్ గైడ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కరీముల్లా జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ మేడే చారిత్రక విశిష్టతను వివరించారు.1800 సంవత్సరం నుంచి పని గంటల కోసం పోరాటం నిర్వహిస్తున్నా,అది నేటికీ ఎనిమిది గంటల పని పోరాటం కోసం ఆందోళన కార్యక్రమాలు చేయాల్సిన పరిస్థితి రావడం బాధాకరమన్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యాలకు, ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నిలదించడం వల్లే నేడు ఎనిమిది గంటల పని విధానం అమలవుతోంది. అయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని మళ్లీ తిరిగి 12 గంటల పని విధానం అమలు కోసం పెద్ద ఎత్తున ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చట్టం చెబుతున్నా.. అది ఎక్కడ అమలు జరగట్లేదని వాపోయారు. ఈ విధానాల పైన ఈ నెల 20వ తేదీన కార్మికులు సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు గంగయ్య బాబు, సుబహాన్, సంధు, మురళి నాయుడు, తులసి, అలీ,వరలక్ష్మి, చంద్రమ్మ, మునిలక్ష్మీ, రేవతి, ప్రభాకర్ రెడ్డి, శంకరయ్య, రమేష్, రమ, అనురాధ, గుణ,తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ డిపో ఆవరణంలో మేడే వేడుకలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మే డే కార్మిక దినోత్సవం వేడుకలు ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంప్లాయిస్ యూనియన్ ఏర్పాటు చేసిన మేడే జెండాను శ్రీకాళహస్తి ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆవిష్కరించారు. కార్మికులు ఐక్యత వర్ధిల్లాలి, ఎంప్లాయిస్ యూనియన్ వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మేడే కేకును అంజూరు తారక శ్రీనివాసులు కట్ చేసి కార్మికులకు యూనియన్ నాయకులకు పంపిణీ చేశారు. కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ రీజనల్ కోఆర్డినేటర్ కెసి రెడ్డి, నరసింహులు, శ్రీకాళహస్తి శాఖ అధ్యక్షులు జిపి ఆచార్య, మాధవాచారి, కుప్పయ్య, లింగమూర్తి, శివప్రసాద్, టిఎల్ మూర్తి. స్వర్ణ మూర్తి, వేలూరు రమేష్,ముని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో** : శ్రీకాళహస్తి మేజర్ న్యూస్: పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మేడే వేడుకలను పట్టణ అధ్యక్షుడు జి విజయ్ కుమార్ నాయుడు. టిఎన్ టియుసి పట్టణ అధ్యక్షుడు అల్లం రవీంద్ర నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి ఘనంగా నివళులు అర్పించి మున్సిపల్ కార్మికులు ఆటో డ్రైవర్ల మధ్య కేక్ కట్ చేసి. మేడే వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా కార్మికుల దినోత్సవం

**కార్వేటినగరం మేజర్న్యూస్:** కార్వేటినగరంలో ఘనంగా కార్మికుల దినోత్సవం నిర్వహించారు, స్థానిక బస్టాండ్ వద్ద, గాండ్లమెట్ట కూడలి వద్ద, ఆటో కార్మికులు అంగన్వాడీ కార్యకర్తలు జెండాని ఎగరవేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం, కార్య నిర్వహణ కోసం పోరాడే శక్తి గా కార్మికులు ఎప్పుడు అందుబాటులో ఉంటారు అని తెలిపారు.



## ద్విచక్ర వాహనం నుండి పడి మహిళకు గాయాలు



**కార్వేటినగరం మేజర్న్యూస్:** మండలంలోని చింత మండి మలుపు వద్ద అదుపు దప్పిన ద్విచక్ర వాహనంపై నుంచి పడి మహిళ ఈమె ఆలతూరు నివాసిగా సమాచారం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. గాయపడిన మహిళను 108 వాహనంలో కార్వేటినగరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు వాహంలో తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు.

## పెద్దపంజాణిలో ఘనంగా మే డే



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను గురువారం పెద్దపంజాణి మండల కేంద్రంలో మండల మహానాడు మరియు ఆటో యూనియన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మే డే ను పురస్కరించుకొని స్థానిక తహసీల్దారు వారి కార్యాలయం వద్దగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ కార్మిక సోదరుల కష్టాన్ని గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కష్టానికి తగిన వేతనాలు ఇవ్వాలని, వారికి సొంత గృహాలు మంజూరు చేయాలని మరియు పని గంటలు తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షులు మంజునాథ్, జిల్లా ప్రచార కార్యదర్శి తిప్పయ్య,ఆటో యూనియన్ నాయకులు ఖాదర్, మండల యూత్ లీడర్ వెంకటేష్, గంగులప్ప, గంగన్న శివన్న, రెడ్డప్ప, శ్రీనివాసులు,ఎల్లప్ప రంగప్ప, అమరనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ బస్సు ఢీకొని సాఫ్ట్ వేర్ ఉద్యోగి మృతి

**పుంగనూరు, మేజర్న్యూస్:** ప్రైవేటు బస్సు ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన పట్టణంలో చోటుచేసుకుంది వివరాల్లోకెళ్తే పుంగనూరు పట్టణం పలమనేరు రోడ్డులో గల ఓం శక్తి ఆలయ సమీపంలో గురువారం మధ్యాహ్నం నాలుగు గంటల ప్రాంతంలో అండిగానిపల్లి గ్రామానికి చెందిన కేశవ కుమారుడు రవితేజ(24) సాఫ్ట్ వేర్ఉద్యోగి ద్విచక్ర వాహనంలోపుంగనూరుకు వస్తుండగా ఎదురుగా వస్తున్న ప్రైవేట్ బస్సు డి కొనడంతొ రవితేజ అక్కడికి అక్కడే మృతి చెందాడు. బస్సు అదుపుతప్పి సుబ్బమ్మ చెరువు సమీపంలో చెట్టుకు ఢీకొని బస్సు ముందర భాగం నుజ్జునుజ్జు అయిందిట్రాఫిక్ అంతరాయం కలుగుతున్నదని సమాచారం తెలుసుకున్న సిఐ సుబ్బరాయుడు తమ సిబ్బందితో అక్కడికి చేరుకొని ట్రాఫిక్ ను అదుపు చేసి మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



## 'మే డే" స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధమవుదాం

**తిరుపతి ఎడ్యుకేషన్,మేజర్ న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, కర్షక, విద్యార్థి,యువజన,నిరుద్యోగ విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్తులో ఉధృతంగా పోరాటాలు చేపట్టాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయని "మే డే" స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ఇందుకు సిద్ధం కావాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసి రాష్ట్ర నాయకుడు పి.వెంకటరత్నం,రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షుడు ఆర్.వెంకయ్య పిలుపునిచ్చారు. "మే డే" సందర్భంగా నగరంలోని 13 ప్రాంతాల్లో ఆశ,అంగన్వాడీలు కార్మిక జెండాలు ఎగురవేశారు.స్థానిక నారాయణ పురం లోని ఐఎఫ్టియు కార్యాలయంలో 139వ మేడే పురస్కరించుకుని కార్మిక జెండాను పి.వెంకటరత్నం ఆవిష్కరించారు. అనంతరం కార్యాలయంలో తిరుపతి కన్వీనర్ పి.లోకేష్ అధ్యక్షతన సమావేశంలో ముందుగా కార్మిక హక్కుల పరిరక్షణకు జరిగిన పోరాటంలో ప్రాణ త్యాగం చేసిన త్యాగధనులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం పి.వెంకటరత్నం, ఆర్.వెంకయ్యలు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులు కాలరాచేలా వ్యవహరిస్తోందన్నారు. కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి, కార్మికుల హక్కులను హరించే



ప్రయత్నం చేస్తోందన్నారు. ఐఎఫ్టియు తిరుపతి కన్వీనర్ ఈ.లోకేష్, పిఓడబ్ల్యు తిరుపతి జిల్లా కన్వీనర్ అరుణ మాట్లాడుతూ "మేడే" అంటే కార్మిక హక్కుల సాధనకు స్ఫూర్తి అన్నారు.కార్మికుల ఐక్యంగా పోరాటాలు చేసినప్పుడే తమ హక్కులను సాధించు కోవచ్చన్నారు. అయితే పాలక వర్గాలు మాత్రం కార్మికులను కులాలు,మతాల పేరుతో విభజించి పాలించడానికి ప్రయత్నిస్తున్నాయని వీటిపట్ల అప్రమత్తంగా ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి రాణి, నాయకురాళ్లు కవిత, శాంతిప్రియ, లక్ష్మీ కళ, నందిని, లక్ష్మీ, తులసి,ప్రమీల, సుజాత, కృప, పద్మ, జలజ, జానకి, ప్రసన్న, రేఖ,జ్యోతి,ఏపీ ప్రగతిశీల అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నగర అధ్యక్షురాలు సుజాత, కార్యదర్శి నాగరత్న, గంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

## 44 ఏళ్లుగా తిరుపతి అభివృద్ధిలో బిల్డింగ్ వర్కర్స్ పాత్ర

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** 1981 నుండి నేటి వరకు 44 సంవత్సరాలుగా తిరుపతి నగర అభివృద్ధిలో బాలాజీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పాత్ర ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఉంటూ వస్తోందని యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తంగవేలు మేస్త్రి వెల్లడించారు. గురువారం 139వ మే డే దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కొర్లగుంట లోని యూనియన్ కార్యాలయం నందు జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర అభివృద్ధికి తమ సంఘం కార్మికులు కారణమైనా..వారికి సొంత గృ




హం లేకపోవడం బాధాకరమన్నారు. కావున ప్రభుత్వం స్పందించి ఇల్లు లేని ప్రతి ఒక్క కార్మికుడికి మూడు సెంట్లు భూమి ఇవ్వాలని, అలాగే పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని కోరారు. అనంతరం తుడా ఆఫీస్,మార్కెట్, మున్సిపల్ ఆఫీస్,కొర్లగుంట మెయిన్ రోడ్డు మీదుగా కార్మికులు పెద్ద ఎత్తున ఊరేగింపుగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొర్లగుంటలోని యూనియన్ కమిటీ హాల్ నందు ఏర్పాటుచేసిన సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు మల్ల కుప్పం శేఖర్ మాట్లాడుతూ ఎంతోమంది కార్మికుల ప్రాణత్యాగాల కారణంగా ఈ మే డే ని నిర్వహించుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు అల్లాబక్షుడు,చిరంజీవి, ప్రధాన కార్యదర్శి జే.రమణ, కోశాధికారి బండి సుబ్రహ్మణ్యం, కార్యవర్గ సభ్యులు చలపతి,మోహన్, బాలాజీ, రమేష్ నాయుడు,హరి, గోవిందరాజులు,గుంజ శ్రీనివాస్,గుంజ రాజశేఖర్,కుమార్,విజయ్ కుమార్, సీనియర్ నాయకులు కృష్ణమూర్తి, శ్రీను,మునిరాజా పెద్ద ఎత్తున భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## మెకానిక్ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తాం

**తిరుపతి రూరల్, మేజర్న్యూస్:** నిరంతరం మెకానిక్ వృత్తిలో శ్రమిస్తూ కుటుంబాలనుపోషించుకుంటున్న మెకానిక్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కుటమి నేతలు భరోసా ఇచ్చారు. శ్రీబాలాజీ టూవీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం మే డే వేడుకలు యూత్ హాస్టల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెకానిక్ కార్మికులు సేవా దృక్పథంతో ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంకుకు వారి ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి మబ్బు దేవనారాయణ రెడ్డి, మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, బుల్లెట్ రమణ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టుకు మెకానిక్ అసోసియేషన్ వెల్ఫేర్ సభ్యులు 60 మంది పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదాతలకు ప్రోత్సాహ సర్టిఫికెట్లను అందజేశారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ కార్మికులు నిరంతరం తమ హక్కుల కోసం శ్రమించి పోరాడి సాధించుకున్న రోజే మేడే అని తెలిపారు. శ్రామికుల అభివృద్ధికి తమవంతుగా కృషి చేస్తామని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షపాతిగా నిలుస్తుందన్నారు. కార్మికల అభ్యున్నతకు కట్టుబడి ఉన్నామన్నారు. అసోసియేషన్ అధ్యక్షులు మోహన్, వ్యవస్థాపకులు ఎన్ఆర్ బాషా మాట్లాడుతూ హక్కుల సాధనకై కార్మికులు గలమెత్తి ఉద్యమించిన రోజు మే డే అని ఈ వేడుకలను ప్రపంచవ్యాప్తంగా యావత్ కార్మికులు అత్యంత వేడుకగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. టూ వీలర్ సృష్టికర్త గాట్లేబ్ డైమ్లెర్ 1885లో మోటార్ సైకిల్ కనుగొన్న రోజుకు గుర్తుగా ప్రతి సంవత్సరం మే డే నిర్వహిస్తున్నమని, మెకానిక్ కార్మికులకు ఆర్యాద్దుడని ఆయన స్ఫూర్తితోనే నేడు కార్మికులు వృత్తిలో కొనసాగుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కొట్టే హేమంత్ రాయల్, యశ్వంత్ రెడ్డి, అసోసియేషన్ సెక్రటరీ విఎస్ హరిప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ చందు, ట్రెజరర్ ఎస్ షఫీ, జాయింట్ సెక్రెటరీ వి ఆనంద్, సలహాదారుడు ఏ ఎమ్ గోపి, కమిటీ సభ్యులు మధు, కుమార్, ప్రసాద్, జాకీర్, గోపి, విశ్వనాథ్తో పాటు కృష్ణారెడ్డి, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.






## ఘనంగా మే డే దినోత్సవం, ర్యాలీ

**నగరి, మేజర్న్యూస్:** మే డే స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కండి అని రాష్ట్రకార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు అన్నారు. మేడే సందర్భంగా మున్సిపల్ కార్యాలయం దగ్గర నుంచి అంబేద్కర్ స్టాచ్ వరకు కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఐదు రాష్ట్ర ఆటో స్టాండ్ నందు నగరి ఏరియా హాస్పిటల్ ప్రాంతాల్లో జెండా ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయం దగ్గర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మురళి అధ్యక్షతన జండా ఆవిష్కరణ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామనాయుడు అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోవిందస్వామి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ 1886 లో చికాగో నగరంలో కార్మికుల పోరాటం ఫలితంగా 8 గం పనీ విధానం సాదించుకున్నందుకు ప్రపంచవ్యాప్తంగా కులాలకు, మతాలకు,ప్రాంతాలకు అతీతంగా హిందూ, ముస్లిం క్రిస్టియన్ అనే తేడా లేకుండా కార్మికుల జరుపుకునే పండుగ మేడే అని గుర్తు చేశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానానికి స్వస్తిపలిగి తిరిగి 12 గంటల పని విధానం తీసుకొచ్చేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తహతలాడుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోవిందస్వామి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చందామరై సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్, గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజేంద్రన్ ఏ ఐ టి యు సి పట్టణ నాయకులు మురళి భాష శేఖర్ నాగరాజు సతీష్ విజయ్ కుమార్ ఆటో యూనియన్ నాయకులు శేఖర్ మునిరత్నం ఆనందరాజు రమేష్ మనీ నందకుమార్ సుబ్రహ్మణ్యం దశరథ ఏఐటియుసి అనుబంధ సంఘాల నాయకులు నాగోమి శాంతి మల్లికమ్మ హేమ సుజాత సంపూర్ణ పార్వతి వసంత కుట్టి లక్ష్మీ పవిత్ర ఆరున మంగమ్మ ఏఐవైఎఫ్ నాయకులు మహేంద్ర భాగ్యరాజ్ సురేష్ ఆశ ,ఆటో,మున్సిపల్ వర్కర్స్, ఏరియా హాస్పిటల్ యూనియన్ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా తెదేపా గ్రామ కమిటీ ఎన్నికలు



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో చిత్తూరు రూరల్ మండలంలో తెదేపా గ్రామ కమిటీల ఎన్నికలు గురువారం ఏకగ్రీవంగా జరిగాయి. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆధ్వర్యంలో.. ఎన్నికల పరిశీలకులు మారుతి పర్యవేక్షణలో.. చిత్తూరు రూరల్ పరిధిలో నాయని చెరువు, తుమ్మింద పాళ్యం, తొప్పాతిపల్లి, పెద్దిశెట్టి పల్లి, చెర్లోపల్లి గ్రామ పంచాయతీలకు సంబంధించి గ్రామ కమిటీ ఎన్నికలు.. స్థానిక నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెదేపా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, మండల కన్వీనర్ శశికర్ బాబు, కార్యదర్శి రఘు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రామికులు చేయి చేయి కలిపినప్పుడే ఏ పరిశ్రమైనా ముందుకు వెళుతుంది



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని మూడెప్ప సర్కిల్ నందు గురువారం సీనియర్ టిడిపి నాయకులు మధుసూదన్ రాయల్ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రామికులు చేయి చేయి కలిపినప్పుడే ఏ పరిశ్రమ అయినా ముందుకు వెళుతుందని, మనం తింటున్న తిండి దగ్గర నుండి లగ్జరీగా తిరిగే కార్లు విమానాల వరకు దాని వెనుకాల ఎంతోమంది కార్మికుల కష్టం ఉందన్నారు, ఈ సందర్భంగా ప్రతి కార్మిక శ్రామికలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లారీ డ్రైవర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చాంద్ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మస్తాన్ నూర్ జగదీష్ మజ్జు అఫ్రోజ్ సయ్యద్, నూర్ షా, అనిల్ రాయల్, పర్వీన్ అహ్మద్ సుహేల్ మస్తాన్ ముబారక్ మౌలా తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేసిన మునిరత్నం



**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా గురువారం కుప్పం మండలం పై పాల్యం పంచాయతీ గ్రామంలో లబ్ధిదారులకి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణి కార్యక్ర మంలో ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి.ఎస్ మునిరత్నం పాల్గొన్నారు. మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను తూ.చ. తప్పకుండా నెరవేరుస్తున్నారని పేర్కొన్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జ్ వెల్లియప్ప, క్లస్టర్ ఇంచార్జ్ సత్యేంద్ర శేఖర్, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి చెక్కునత్తం మణి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మురళి, టీడీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ే పింఛన్ల పంపిణీ చేసిన మండల అధ్యక్షులు



**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఒకటవ తేదీ వృద్ధాప్య పింఛన్ల కార్యక్రమం మండల అధ్యక్షుడు బాబు నాయుడు ఆధ్వ ర్యంలో పింఛన్లు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మారిన తర్వాత వృద్ధాప్య పింఛన్లను ప్రతి ఒక్కరికి సకాలంలో అనగా ఒకటవ తేదీ నాడే అందించి ప్రతి పేదవాడి కళ్ళల్లో ఆనందాన్ని చూడాలనే ఉద్దేశంతో తమ నాయకుడు నారా చంద్రబాబునాయుడు ఆనాడు ఎన్నికల సమయంలో తెలిపారని. ఇచ్చిన మాట ప్రకారం ఒకటవ తేదీ నాడు ప్రతి గడపగడపకు ప్రభుత్వ ఉద్యోగులే కాకుండా ప్రజాప్రతినిధులు కూడా ఈ పింఛన్ల కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్కరికి పింఛన్లు అందే విధంగా చూస్తున్నారని తెలిపారు. తమ నాయకుడు ఆశయాలను ముందుకు తీసుకెళ్లే విధంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నుండి నాయకుల వరకు ప్రతి ఒక్కరు కష్టపడుతున్నారని మండల అధ్యక్షుడు బాబు నాయుడు తెలిపారు.

## ఉపాధి హామీ శ్రామికుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న రామప్ప



**కుప్పం, మేజర్ న్యూస్:** ఉపాధి హామీ శ్రామికుల ఆత్మీయ సమావేశంలో కుప్పం మండలం, చెక్కునత్తం పంచాయతీ కి చెందిన రామప్ప అనే రైతు గురువారం పాల్గొన్నారు. ఉపాధి శ్రామికుల ఆత్మీయ కలయిక సమావేశం గురువారం విజయవాడలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయతీ రాజ్, గ్రామీణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ గారితో ఉపాధి హామీ శ్రామికుల ఆత్మీయ సమావేశంలో రామప్ప పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గత సంవత్సర కాలం నుండి ఉపాధి హామీలో శ్రామికులుగా పనిచేసి మామిడి చెట్లు పెట్టి సాగుచేసి, మామిడి చెట్లతో పాటు చామంతి పూలు సైతం నాటినట్లు అయన పొందిన లబ్ధి గురించి వివరించారు.

# ఎస్వీ వైద్య కళాశాలలో ఘనంగా మే డే ఉత్సవాలు



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో 139వ మే డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఎస్ .వి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాధా ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేసి ప్రసంగించి, వైద్య ఉద్యోగులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. వైద్య రంగంలో పని చేయు వైద్య ఉద్యోగులు ఎమర్జెన్సీ సమయం లో పని గంటల మించి కూడా పనిచేయవలసి వస్తున్నది, మీరు మీ హక్కులతో పాటు మీ బాధ్యతలను కూడా సక్రమం గా నెరవేర్చిన మీకు ఏ సమస్య వచ్చిన నా దృష్టికి తీసుకొని వచ్చిన వెంటనే నేను పరిష్కరించగలను అని తెలియజేశారు. వైద్య కళాశాల ఉపాధ్యక్షులు డాక్టర్ ఎం. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎంతోమంది ప్రాణ త్యాగం చేసి సాధించిన ఈ హక్కులు కాపాడుకుంటూ ఐక్యంగా ఉండి, సమిష్టి కృషి చేసి మెరుగైన వైద్య విద్య అందించడంలో మీ కృషి ఎంతో అవసరమని వైద్య కళాశాలలో పని చేయు చిన్న ఉద్యోగులకు కూడా ఎటువంటి సమస్య లేకుండా పరిష్కరించేల కృషి చేస్తామని తెలియజేశారు. ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. గిరిబాబు మాట్లాడుతూ ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ గత 73 సంవత్సరములు గా వైద్య ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ అధికారు లకి, ఉద్యోగుల మధ్య వారిదిగా ఉండి సమస్యలు పరిష్కారానికి అనేక పోరాటాలు చేసి సాధించిన 3 షిఫ్ట్ ల పని గంటల విధానాలు, 35 రోజుల లీవులు, వీక్లీ ఆఫ్, సాధారణ సెలవులు, పి ఆర్ సి లో అసమానతలు తొలగించడం, నాల్గవ తరగతి ఉద్యోగుల పదోన్నతులు, నాన్ మెడికల్ అసిస్టెంట్ పదోన్నతులు, బయో కెమిస్ట్, డైటీషియన్, జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్,ఎం ఎన్ ఓ,ఎఫ్ ఎన్ ఓ, హెడ్ నర్స్, నర్సింగ్ సూపర్డెంట్, ఫార్మసీ ఆఫీసర్,సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ ఇలా అనేక పదోన్నతులు సాధించడం జరిగినది. ఏపీ ఎన్జీవో తిరుపతి జేఏసీ చైర్మన్ సిరిమామిళ్ల సురేష్ బాబు మాట్లాడుతూ వైద్య ఉద్యోగులకు 139వ మే డే శు భాకాంక్షలు తెలియజేస్తూ కార్మికులందరూ కలసికట్టుగా ఐక్యంగా ఉండి ఒకే వేదికపై సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని గత ప్రభుత్వాలు ఉద్యోగ సంఘాలను విభజించి పాలించి వారికి ఐక్యత లేకుండా చేశారు. వైద్య ఉద్యోగులు చేసే పోరాటాలకి ఏపీ జెఎసి అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వీరకిరణ్, బ్రాంచి కార్యదర్శి కే సి.సుబ్రహ్మణ్యం, కోశాధికారి కే. కిరణ్, కే.మురళి, పి.మునిరత్నం, వర్మ , కే.రాజ్యలక్ష్మి, టి.శ్రీదేవి, ఈసాక్, ఆర్. బి షీలా, ఎన్.సుజాత, హేమలత, ఓ.స్వర్ణ, విజయలక్ష్మి, సుమలత, మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## నాయుడుపేటలో ఘనం మేడే ఉత్సవాలు

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ ( ఏఐఎఫ్ బి) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నాయుడుపేట పట్టణంలో 2025 మే ఒకటి ఉదయం 10 గంటలకునాయుడుపేట బైపాస్ రోడ్ లోని గోమాత సెంటర్ ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి టి రామచం ద్రయ్య ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వి సుందర



రామరాజు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మేడే ఉత్సవాలు ఘనంగా జరుగుతున్న ఈ నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు చట్టాన్ని అమలు జరపాలని 25,000 వేలు కనీస వేతనాన్ని అమలు జరపాలని గ్రామీణ వృత్తి కళాకారులకు చట్టబద్ధత కల్పించి 10,000రూపాయలు పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టి గ్రామీణ వృత్తి కళాకారులను రక్షించుకోవాల్సిన బాధ్యత తీసుకోవాలని, కేంద్ర ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను బలహీనపరిచి. కార్మిక వర్గాన్ని అణిచివేయటానికి ప్రవేశపెట్టిన లేబర్ కోడ్ బిల్లులను నిషేధించాలని, అసంఘటిత కార్మికులకు చట్టబద్ధమైన రక్షణ కల్పించాలని, ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి కార్మికులకు చట్టబద్ధమైన ఉద్యోగ ఉపాధిరక్షణ కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో నేతాజీ కళావేదిక, నాయకులు ఎన్ జయరామయ్య, బెల్లంకొండ రత్నమ్మ, సుధాకర స్వామి, రాజారెడ్డి దొరసామినాయుడు సురేష్ కమలమ్మ, సుజాత, పెంచలమ్మ, లతోపాటు వందలాదిమంది మహిళా కళాకారులు, కార్మిక సంఘాలు చెందిన పలువురు

## ఎమ్మెల్యే కార్యాలయంలో ఫిర్యాదుల స్వీకరణ రద్దు



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కార్యాలయంలో ప్రతి శుక్రవారం నిర్వహించే "ప్రజా ఫిర్యాదుల స్వీకరణ" కార్యక్రమం అనివార్య కారణాల వల్ల ఈ శుక్రవారం నిర్వహించడం లేదని ఎమ్మెల్యే కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం వచ్చేవారం నుంచి యథావిధిగా కొనసాగుతుందన్నారు. చిత్తూరు నియోజకవర్గ ప్రజలు పై విషయాన్ని గమనించాలని కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మేడే వేడుకలు



**పలమనేరు, మేజర్ న్యూస్:** ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఏరియా హాస్పి టల్ పలమనేరు నందు మేడేను జరుపు కోవడం జరిగింది. ఈ మేడే సందర్భంగా పలమనేరు ఏరియా హాస్పిటల్ మెడికల్ సూప రెండెంట్ డాక్టర్ మమతా రాణి చే జెండా ఆవిష్కరణ చేయడం జరిగిందన్నారు. అందుకు ఏరియా హాస్పిటల్ వైద్య సిబ్బంది అందరూ హాజరైనారు. గౌరవాధ్యక్షులుగా జిల్లా సెక్రటరీ ఏ రాధా ఏరియా హాస్పిటల్ మెడికల్ యూనియన్ ప్రెసిడెంట్ విజయ కుమారి, సెక్రెటరీ జనరల్ సెక్రటరీ శబరిన్ తాజ్, ట్రెజరర్ జయశ్రీ, హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### మైనార్టీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి అవకాశం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మైనారిటీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి నిమిత్తం ఆసక్తి అర్హత గల అభ్య ర్థులు 2025-26 ఆర్థిక సంవత్సరమునకు గాను వెబ్ సైట్ నందు స్వయంగా మీ మొబైల్‌లో గాని లేదా మీ సమీప సచివాలయంలోగాని దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కావలసిన ధ్రువీకరణ పత్రాలు కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు, పాస్‌పోర్ట్ సైజ్‌ఫోటోలు, రేషన్ కార్డు, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రము, మొబైల్ నెంబర్, బ్యాంక్ పాస్ బుక్, కావున ఈ దిగువ తెలిపిన కార్పొరేషన్ లకు సంబంధించిన వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేయడమైనది. ముస్లిం, క్రిస్టియన్, బుద్ధిస్, సిక్కు, జైన్,అండ్ ప్యారిస్ వారు దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ ఈ నెల 25 అని తెలిపారు.



## శ్రామిక శక్తి తోడుగా...నీడగా ఘనంగా మేడే

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రమకు.. శక్తికి..పోరాటాలకు ప్రతీకగా నిలిచే ఎర్రజెండా వాడవాడలా రెపరెపలాడింది. 139వ ప్రపంచ కార్మికులు దినోత్సవాన్ని గురువారం నియోజకవర్గం వ్యాప్తంగా కార్మిక సోదరులు ఘనంగా జరుపుకున్నారు. కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎర్ర జెండాలు ఆవిష్కరించి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలంటూ ప్రతినబూనారు. మేడే ఆవశ్యకతను గుర్తు చేసుకున్నారు. మేడే సాక్షిగా కార్మిక, కర్షక వ్యతిరేక చట్టాలపై తిరగబడాలనీ, ఒక్కతాటిపై నిలబడాలని ఉక్కు పిడికిలి బిగించారు. శ్రామిక శక్తిని కార్పొరేట్లకు దోచిపెట్టే లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు విశ్రమించొద్దని నినదించారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య ఆధ్వర్యంలో మేడే వేడుకలు జరిగాయి. కార్మికుల హక్కులు సాధనలో నమిధలైన అమరవీరుల త్యాగ దినోత్సవాన్ని మేడేగా జరుపుకుంటున్నామనీ, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని పుల్లయ్య పిలుపునిచ్చారు. స్థానిక కూరగాయలు మార్కెట్ వద్ద హమాలీల సమక్షంలో, గుడివీధిలో వేడాం ఆటో యూనియన్, సీఐటీయూ కార్యాలయంలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో, శ్రీకాళహస్తి ఐసీడీఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో, తంగేళ్లపాలెం లారీ, టిప్పర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, తొట్టంబేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో, బోనుపల్లి యువత ఆధ్వర్యంలో మే డే వేడుకలు నిర్వహించారు. యూటీఎఫ్ నాయకులు మోహన్ బాబు, శ్రీనివాసులు, వెంకటకృష్ణ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, నాయకులు షరీఫ్, గంధం మణి, ఈశ్వరయ్య, వేణు, కుమార్, గురునాధం, అన్వర్ బాషా, ఉస్మాన్ బాషా, రాజా, మనోహర్, మూర్తి, ఈశ్వరయ్య, రేవతి, నాగరాజమ్మ, సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో అదనపు ఈఓ తనిఖీలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న కొబ్బరికాయలు విక్రయ కేంద్రం, టీటీడీ ప్రచురణల విక్రయకేంద్రం, డాలర్ల విక్రయ కేంద్రాలను గురువారం ఉదయం టీటీడీఅదనపు ఈఓ వెంకయ్య చౌదరి తనిఖీ చేశారు. ముందుగా అఖిలాండం వద్ద ఉన్న కొబ్బరి కాయలు విక్రయ కేంద్రంలో తనిఖీలు నిర్వహించి కొబ్బరి కాయల సైజును పరిశీలించారు. కొబ్బరి కాయల విక్రయంపై భక్తుల అభిప్రాయాలను ఆరా తీశారు. అనంతరం టీటీడీ ప్రచురణల విక్రయ కేంద్రానికి చేరుకున్న అదనపు ఈవో స్టాక్‌ను పరిశీలించారు. అగరబత్తులు, పంచగవ్య ఉత్పత్తుల విక్రయాలను పరిశీలించారు. అదేవిధంగా టీటీడీ డాలర్ల విక్రయ కేంద్రానికి చేరుకుని డాలర్ల విక్రయం పరిశీలించారు. అమ్మకాలపై వివరాలను అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.





# ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో మరమ్మత్తులు పూర్తి చేయాలి

## కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో అవసరమైన మరమ్మత్తులను నాణ్యతతో చేపట్టాలని, అలాగే వాటికి సంబంధించిన అంచనాల ప్రతిపాదనలను నిర్దేశించిన గడువులోపు పంపించాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జరిగిన సమీక్షా సమావేశంలో సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖలతో పాటు మహాత్మా జ్యోతిరావు పూలే, డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలల అధికారులు, ఇంజినీరింగ్ శాఖాధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. కనీస మౌలిక వసతుల కోసం అవసరమైన మరమ్మత్తులకు ప్రత్యేక నిధులు కేటాయించినందున, వాటిని ప్రణాళికాబద్ధంగా వినియోగిస్తూ పనులు నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. సంబంధిత శాఖలు మరమ్మత్తుల అవసరాలను గుర్తించి, అవసరమైన నిధుల అంచనాలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదనంగా అవసరమైన నిధులు సిఎస్ఆర్, ఎంపీ లాడ్స్, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ద్వారా సమీకరించి మరమ్మత్తులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. వసతి గృహాల్లో మరుగుదొడ్ల మరమ్మత్తులు, రన్నింగ్ వాటర్ అందుబాటులో ఉండేలా, ప్రతి కొళాయికి ట్యాప్ ఏర్పాటు, ట్యూబ్ లైట్లు, ఎలక్ట్రికల్ వైరింగ్, ఎల్ఈడి బల్బులు, వంటగదికి ఎగ్జాస్ట్ ఫ్యాన్, స్టోర్‌కు మెష్, కిటికీలకు దోమల మెష్, తలుపులు, లీకేజీ రహిత గదులు, ఫ్లోరింగ్, తాగునీటి ప్లాంట్ లాంటి పనులు నాణ్యతతో, లోపంలేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. సాంఘికసంక్షేమశాఖ హాస్టళ్ల మరమ్మత్తుల నిమిత్తం ఏపీ ఈడబ్ల్యూఐడీసీ ఇంజినీరింగ్ అధికారులు నిధులను సకాలంలో వినియోగించి పనులను నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. పూర్తయిన వసతి గృహాలను స్థానిక శాసన సభ్యులు, ప్రజాప్రతినిధుల ద్వారా ప్రారంభించాలన్నారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ, సాధికార అధికారి విక్రం కుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి రాజేంద్ర రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల సుబ్రమణ్యం రెడ్డి జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రాజాసోము, జిల్లా ముఖ్యప్రణాళిక అధికారి (ఇంచార్జి) వెంకటేశ్వరరావు, జిల్లా భూగర్భ గనుల శాఖ అధికారి, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి, మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల జిల్లా సమన్వయకర్త రేష్మ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల జిల్లా సమన్వయకర్త గీత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నెల్లూరు, అసిస్టెంట్ సంక్షేమ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.





# తగ్గేదేలే అంటున్న మద్యం మాఫియా

(మొదటిపేజీ తరువాయి)

2 నుంచి 4 షాపులు దర్శన మిస్తున్నాయి. దీన్ని భట్టి చూస్తే మండల పరిధిలో సుమారు 160 బెల్టు షాపులు అధనంగా పేదలకు అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు పిలుస్తుంది. ఇంత జరుగుతున్నా నాయకుల బత్తిళ్ళతో స్టేషన్‌కే పరిమితం అయిన ఆశాఖ సిబ్బంది. పచ్చని గ్రామాల్లో మద్యం షాపుల వలన ప్రతి పేదవాడి కుటుంబంలో చిచ్చు. సిండికేటీకి ప్రతి బెల్టుషాపుకి రూ.10వేలు డిపాజిట్ పేరుతో వసూలు, ప్రతి బాటిల్‌పై రూ.10లు అదనంగా వసూలు చేస్తున్నట్లు సమాచారం. సిండికేట్ మాయాజాలం ఒకటి వెలుగులోకి వచ్చింది. అబ్కారిశాఖ తనిఖీలు నిర్వహించి బెల్టు షాపుల నిర్వాహకులపై టార్గెట్ రూపంలో కేసులు పెట్టాలి. అయితే ఆ కేసులు కూడ మేము చూసుకుంటాం, మేము కేసులకు సహకరిస్తాం, అయితే ఒకటే షరత్ మీరు ఎప్పుడు దాడులకు వస్తారన్న విషయం మాకు తెలియపరిస్తే మేము మీకు సహకరించి మీకు తోడుగా ఉంటాం. దీంతో ఏడ్చే పసి బిడ్డకు లాలి పాప చూపించినట్లు తన ఖీలకు వచ్చే అధికారులకు కొన్ని షాపులును టార్గెట్ చేసి బెల్టు షాపులపై దాడులు నిర్వహించి స్టేషన్‌కి తీసుకు వచ్చి తూతూ మంత్రంగా కేసు నమోదు చేసి పంపుతారు. బెల్టుషాపుల యాజమానులు ఇదేంది సామి అని పిండికేటు వాళ్ళను అడిగితే అవునా మాకు తెలియదు మేము మాట్లాడి పంపుతామని మాట దాట వేస్తారు. ఇంత జరుగు తున్న అటు జిల్లా అధికారులు గాని ఇటు డివిజన్ స్థాయి అధికారులు గాని పట్టించు కోవడంపై ప్రజలు పలు రకాలుగా విమర్శలు చేస్తున్నారు.



# టీటీడీ భద్రత ఏర్పాట్లపై విజిలెన్స్ ఆక్టోపస్, ఇంటెలిజెన్స్‌తో ఎస్పీ సమావేశం

(మొదటిపేజీ తరువాయి)

చేయాలని సూచించారు. కీలక ప్రదేశాల్లో నిరంతరం తనిఖీలు నిర్వహించాలన్నారు. గూడ్స్ వెహికల్‌ను అలిపిరిలో సాంకేతిక పరిజ్ఞానం తోపాటు మాన్యువల్‌గా కూడా తనిఖీలు చేయాలని ఆదేశించారు. తిరుపతిలో ఉన్న ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారి గుర్తించి, వారి వద్ద ఉన్న గుర్తింపు కార్డులతో పాటు వారి అడ్రస్సులను నిరంతరం సేక రించాలన్నారు. మీమీ పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న ప్రతి చిన్న షాపు డేటా తోపాటు మీ స్టేషన్ పరిధిలో ఉన్న పెద్ద పెద్ద నిర్మాణాల పైన నిఘా ఉంచాలన్నారు. నిత్యం హెూంస్టేలు, లాడ్జిస్ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. ఇల్లును అద్దెలకు ఇప్పించే బ్రోకర్స్‌తో మీటింగ్ నిర్వహించాలని, బాడుగు ఫారంలో డేటా సర్వే సేకరించాలని అధికారులను ఆదేశించారు. తిరుపతిలో చిన్న ఘటన జరిగిన దాని ప్రభావం ఎక్కువగా ఉంటుందని విధి నిర్వహణలో ఉన్న అన్ని శాఖల సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. తిరుమలకు వెళ్ళె అన్ని మార్గాల వద్ద పటిష్టమైన భద్రతతోపాటు నిఘా ఏర్పాటు చేయాలన్నారు. మనం తరచుగా తనిఖీ చేస్తే ఎవరు రారని మనకు కొంత నమ్మకం ఉంటుందన్నారు. వెహికల్స్ ట్రావెలింగ్ వాహనాలను తరువుగా చెక్ చేయాలన్నారు. నూతనంగా అలిపిరి వద్ద ఏపీఎస్పీ చెక్ పోస్ట్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు మనోహచారి శాంతి పద్ధతులు రామకృష్ణ తిరుమల, డీఎస్పీ భక్తవత్సలం, తిరుపతి టౌన్, రామకృష్ణ చారి ట్రాఫిక్, రవీంద్రారెడ్డి ఆర్మడ్ రిజర్డ్, సీఐలు రామాకిషోర్, మురళి మోహన్ రావు, విజిలెన్స్ అధికారులు ఇంటెలజెంట్స్, ఆక్టోపస్ అధికారులు పాల్గొన్నారు.




# అంగరంగ వైభవంగా సీతారామ కల్యాణ మహెూత్సవం

**కోట, మేజర్‌న్యూస్:** కోట మండలం తిన్నెలపూడి గ్రామంలోని ఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద శ్రీ సీతారామ కళ్యాణ మహెూత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. సీతారామ థార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రవాస భారతీయులు రామిరెడ్డి వేంకట రామిరెడ్డి, హైమావతమ్మ, మధు కిరణ్ రెడ్డి, లావణ్యల కుటుంబ సభ్యులు ఆర్థిక సౌజన్యంతో మాసం మాసం శ్రీవారి కల్యాణ మహెూత్సవం కార్యక్రమంలో భాగంగా సంస్థ ప్రతినిధులు, తిరుపతి జిల్లా అర్చక సలహా మండలి సభ్యులు దీవి అనంతాచార్యులు వైఖానస ఆగమోక్తంగా కళ్యాణ మహెూత్సవాన్ని జరిపించారు. కళ్యాణం అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం,మోచర్ల సుష్మారెడ్డి రితీష్ సాయి రెడ్డి అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో కావేరి అశోక్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, అరసి నరేష్ శర్మ,కోన సాయిబాబు స్వామి,నులక కోటయ్య తదితరులు పాల్గొన్నారు.



జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## ప్రభుత్వ భూముల్లో చెట్లు నరికిన వారిపై కేసు నమోదు చేయాలి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలం కేశవ కుప్పం పంచాయతీ మర్రిమానిండ్ల గ్రామం 13/8 సర్వే నంబర్ ప్రభుత్వ భూమిలో నాటినటువంటి చెట్లను లక్ష్మణ రాజు మరియు అతని భార్య కలిసి చెట్లను నరికి వేసి భూ కబ్జా చేయుటకు పాల్పడుతున్నారు. కావున ఎస్టీటీ చట్టాల ప్రకారం వీరిపై కఠిన చర్యలు తీసుకోవలసినదిగా పోలీసు వారికి ఎమ్మార్వో అదేవిధంగా ఫారెస్ట్ అధికారులకు సామాజిక సేవకులు మరియు ప్రకృతి పరిరక్షకులు అయినటువంటి దామోదర్ రాజు మరియు గ్రామస్తులు కోరుచున్నారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం అభిషేకం ప్రత్యేక పూజలు సాయి వ్రతం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు .ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రాయల్ చెరువు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్ర రెడ్డి, ఉపాధ్యక్షులు రామ్ శెట్టి రాజశేఖర్, ఉప కార్యదర్శి చిరంజీవి రెడ్డి, భక్తులు మహిళలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మేడే సందర్భంగా మజ్జిగ పంపిణీ



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం 32 వ వార్డు బీపీ అగ్రహారం టర్నింగ్ నందు శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు పోలూరు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మేడే సందర్భంగా చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి టిడిపి పట్టణ అధ్యక్షులు జి.విజయ్‌కుమార్ క్లస్టర్ ఇంచార్జ్ కంటా రమేష్ ముఖ్య అతిథులు గా పాల్గొని మజ్జిగ పంపిణీ చేసి చలి వేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో టిడిపి నాయకులు, బాలయ్య, లోకేష్, వెంకటరమణ, ఎంఎస్ రెడ్డి, దొరబాబు, కె.వి ప్రతాప్, మురళి, గోపి యాదవ్, గంగిరెడ్డి భాస్కర్, మునయ్య, మహేష్,గంగ ధరం, అస్సలామ్, చందు, వెంకటేష్ తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ 95.8 8 శాతం పంపిణీ

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లో 95.88% పంపిణీ చేసినట్లు ఎంపీడీవో చంద్రమౌళి, ఈవో పీఆర్డి నాగరత్నమ్మ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 7 గంటల నుంచి సాయంకాలం ఐదు గంటల వరకు సచివాలయ సిబ్బంది తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఇంట్లో వద్దకు వెళ్లి పంపిణీ చేశారు. మిగిలిపోయిన వాటిని రేపు ఉదయం పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.

## భవన నిర్మాణం కార్మికులకు అల్పాహారం

**- జనసేన ఇంఛార్జి వినుత కోటా**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** అంతర్జాతీయ కార్మికులు దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా శ్రీకాళహస్తి పట్టణం రామసేతు వంతెన వద్ద భవన నిర్మాణ కార్మికులకు అల్పాహారం టిఫిన్ ఏర్పాటు చేసి వారితో కలిసి సహపంక్తి భోజనం చెయ్యడం జరిగింది. సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో కార్మికులకు, కర్షకులకు ఉపాధి పెద్ద ఎత్తున కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులు వినుత కోటాతో కూటమి ప్రభుత్వంలో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో అందరూ ఉపాధి కలుగుతుందని, నిత్యావసర వస్తువుల ధరలు కూడా తగ్గడంతో తమ కుటుంబ పోషణకి ఇబ్బందులు తగ్గాయాని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కావలి శివకుమార్ ,తోట గణేష్, పేట చంద్ర శేఖర్, లక్ష్మి, రాజ్య లక్ష్మి, వెంకట రమణ యాదవ్, జ్యోతీ రామ్, సురేష్, శీను, లక్ష్మణ్, దినేష్, గురవయ్య, మని, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి ఏపీసీడ్స్‌లో మేడే వేడుకలు




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఏపీ సీడ్స్ కార్యాలయంలో మేడే వేడుకలు చేపట్టారు. ఏపీ సీడ్స్ కార్మిక యూనియన్ టిఎన్ టి యుసిలో విలీనం చేసుకొని టిఎన్టియుసి జెండాను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని యూనియన్ నాయకులు ఈశ్వర్ రెడ్డి నిర్వహించారు. కార్మికులు ఐక్యత వర్ధిల్లాలి టిఎన్టియుసి జిందాబాద్ హమాలీలు యూనియన్ వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఏపీ సీడ్స్ హమాలీల యూనియన్ టిఎన్టియుసి అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కార్మికులు దినోత్సవం సంతోషంగా జరుపు కోవాల్సి ఉండగా నేడు కార్మికులు ఉపాధి కోసం ఎదురుతెనులతో చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ సీడ్స్ మేనేజర్ వైఖరి మూలంగా పనులు లేకుండా పోయాయని, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి జోక్యం చేసుకొని రైతులకు కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మునయ్య, గురవయ్య, హరిబాబు, చంగల్ రాయలు, మోహన్ , శివ తదితరులు పాల్గొన్నారు.

# 30 ఏళ్లుగా సేవలందిస్తున్న కార్మికులను గుర్తించండి

**-ఇప్పటికైనా వారిని రెగ్యులర్ చేయండి**
**-విద్యుత్ సంస్థ యాజమాన్యానికి ఎం.సుధాకర్ విజ్ఞప్తి**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థలో గత మూడు దశాబ్దాలుగా సేవలందిస్తున్నటువంటి కాంట్రాక్ట్ కార్మికులను గుర్తించి,వారిని ఇప్పటికైనా రెగ్యులరైజ్ చేయాలని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (జి-3045) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సుధాకర్ విద్యుత్ సంస్థ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.గురువారం 139 వ"మే డే"ని పురస్కరించుకుని రేణిగుంట సబ్ స్టేషన్ నందు అసోసియేషన్ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు ఎం.ప్రహ్లాదయ్య, సలహాదారుడు ఆర్బి.రమేష్ చేతులమీదుగా జెండా ఎగురవేసి నినాదాలు చేశారు.అనంతరం అసోసియేషన్ తిరుపతి నాయకుడు జి.వెంకటరత్నం ఆధ్వర్యంలో అక్షయ క్షేత్రంలోని పిల్లలకు అల్పాహార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.. కార్మికులందరికీ "మే డే" శుభాకాంక్షలు తెలియజేశారు.మూడవ పార్టీ విధానం వల్ల విద్యుత్ సంస్థలు నైపుణ్యం లేని కార్మికులు ప్రమాదాల బారిన పడటంతో వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వాపోయారు. నైపుణ్యం కలిగి మూడు దశాబ్దాలుగా సేవలందిస్తున్న టువంటి విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు చాలీచాలని జీతాలతో వెట్టి చాకిరీ చేస్తూ జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.60 అడుగుల ఎత్తులో పనిచేస్తున్నటు వంటి సిబిడి గ్యాంగ్ కార్మికులు,132 కెవి సబ్ స్టేషన్ పూర్తి బాధిత వహిస్తూ సబ్ ఇంజనీర్గా డిప్లమో ఇంజనీర్స్,ఏపీ ట్రాన్స్కో అలాగే డిస్కం లో స్కిల్డ్ కార్మికులుగా నిత్యం కాకుల్లా రాలిపోతున్న టువంటి ఐటిఐ కార్మికుడి పరిస్థితి ఏంటన్నారు. 24 గంటలు సబ్ స్టేషన్ బాధ్యత వహిస్తూ సంస్థ యొక్క ఆస్తులను కాపాడుతూ వాచ్ అండ్ వర్డ్స్ గా సంస్థ ఆర్థిక వ్యవహారాలు చూస్తూ కంప్యూటర్ ఆపరేటర్లు,అధికారులు అందరికీ సేవలందిస్తూ అన్ స్కిల్డ్ కార్మికులు కష్టపడుతు న్నారని అన్నారు.జెన్కో విద్యుత్ ఉత్పత్తికి, దశాబ్దాలుగా ప్రజలకు ఏ కష్టం వచ్చినా సేవలు అందిస్తున్నారని అన్నారు.హుద్ హుద్ తుఫాన్,తితిలి తుఫాన్,కరోనా లాంటి క్లిష్ట సమయాల్లో సైతం ప్రజలకు సేవలు అందించామని,అయితే తమను ప్రజాప్రతినిధులు కేవలం ఓటు బ్యాంకుగా చూడడం బాధాకరమన్నారు.తక్షణం మూడో పార్టీ విధానాన్ని రద్దుచేసి సమాన పనికి సమాన వేతనం సాధించుకుంటామని అసోసియేషన్ తరపున కార్మికులకు హామీ ఇస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ప్రహ్లాదయ్య, సలహాదారు ఆర్ బి. రమేష్,ఏజీ ఉదయ్ కుమార్,జిల్లా ట్రెజరీ ఏ.రాజు,తిరుపతి ఆపరేషన్ నాయకుడు జి.వెంకటరత్నం,సీనియర్ కార్మికులు రవి,విజయ్,గోవిందు, గంగయ్య, కలికిరి డివిజన్ మనోజ్, పుత్తూరు నాయకుడు సి.మదన్ కుమార్ పాల్గొన్నారు.

# వైయస్సార్ పార్టీ కార్యాలయంలో మేడే వేడుకలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో వైయస్సార్సీపి పార్టీ కార్యాలయంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు సురేష్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. ఆటో యూనియన్ నాయకులు ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి కార్మిక దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్క కార్మిక సోదరులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. శ్రీకాళహస్తి వైయస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించినాము ప్రతి ఒక్క కార్మికుడికి సమస్య పరిష్కారం కోసం వైఎస్ఆర్సిపి పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు సాధన మున్న రాయల్, నియోజవర్గం యువజన అధ్యక్షుడు శ్రీవారి సురేష్, మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణ కుమార్, నియోజవర్గం మైనార్టీ అధ్యక్షులు పఠాన్ ఫరీద్, కామి వెంకటేశ్వర్లు, వేలూరు రమేష్,అస్లాం, జుమ్లేషా, గౌస్ బాషా, ఫజల్, షబ్బీర్, ఉస్మాన్, మస్తన్, ఆటో యూనియన్ నాయకులు దస్తగిరి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## హిరణ్యగర్భ కన్నడ పుస్తక రచయిత నవీన్‌కు చిరుసన్మానం

**పలమనేరు, మేజర్ న్యూస్:** బెంగుళూరు నగరానికి చెందిన హిరణ్యగర్భ కన్నడ పుస్తక రచయిత నవీన్ కు గంగవరంలో ఉన్న కళామందిరమును సందర్శించిన సందర్భంగా చిరు సత్కారం చేయడం జరిగింది. సత్కరించిన వారు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి. తులసినాథం నాయుడు, కార్యదర్శి పుష్ప, జే.టి.డి నిర్వాహకులు ధనంజయ, శ్రీపురం సీతారామయ్య, హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు శివ, తదితరులు పాల్గొన్నారు.




## కార్మికులు ఐక్యత వర్ధిల్లాలి....

# ఆటో యూనియన్ కార్మికుల ర్యాలీ

**ఎస్ఆర్ పురం, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గం ఎస్ఆర్ పురం మండలం మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ 49 కొత్త పల్లి మిట్ట వాణిజ్య కూడలి లో కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదం చేస్తూ ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. చిత్తూరు పుత్తూరు రోడ్డులో ఉన్న అంబేద్కర్ ఆటో యూనియన్ సిఐటియు, తిరుపతి రోడ్డు లో ఉన్న మహాత్మా గాంధీ ఆటో యూనియన్ సిఐటియు ఆటో యూనియన్ కార్మికులు గురువారం మే డే సందర్భంగా ఆటోలకు పూజలు నిర్వహించి జెండా ఎగరవేసి పండ్లు, స్వీట్లు, మిఠాయిలు పంచి పండుగ వాతావరణం లో మే డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ ఆటో యూనియన్ అధ్యక్షుడు మురుగేష్ మాట్లాడుతూ ... చికాగోలో ఉన్న కొంతమంది రక్తతర్పణం చేసి కేవలం తమ దేశంలో ఉండే కార్మిక వర్గానికి కాకుండా ప్రపంచమంతటికీ కొత్త వెలుగును అందించి మేడే ఒక చారిత్రాత్మక చైతన్య దినముగా అందించిన ఘనత ఆ మహనీయులకే దక్కుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో సెల్వం విజయకుమార్ వెంకటేష్ ధనంజయ జీవరత్నం విష్ణు సురేష్ గోపి నాగరాజు శశి శేషాద్రి నాగభూషణం సామివేల్ విక్రమ్ తవముని జగన్నాథం ఆటో యూనియన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# క్రికెట్ బెట్టింగ్ గొడవలో దాడులు...దానిని విలేకరులపై దాడిగా సృష్టించడం సరికాదు

**- దాడులు, అక్రమ కేసులు సంస్కృతి వైసీపీదే**

**- తెలుగుదేశం ఎస్టీ సెల్ తిరుపతి జిల్లా అధ్యక్షులు సుబ్బయ్య, చుక్కల రమేష్**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తిలో క్రికెట్ బెట్టింగ్ వ్యవహారంలో నకిలీ రిపోర్టర్ హరీష్ రెడ్డికి తలెత్తిన వివాదంలో చోటుచేసుకున్న గొడవలో దాడులు జరిగాయి. ఈ దాడులలో హరిష్ రెడ్డితో కలిసి సాక్షి విలేకరి శ్రీను పాల్గొన్నాడు అని తెలుగుదేశం తిరుపతి జిల్లా అధ్యక్షులు ఎం సుబ్బయ్య. చుక్కల రమేష్ పత్రిక విలేకరులు సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పత్రికా విలేకరులు జరిగిన దాన్ని చూసి వ్రాసుకుని ఎవరన్నా తీసుకొని వార్తలు ప్రచురించాలి. అలా కాకుండా కొంతమంది విలేకరులు అని చెప్పుకొని ఇరు వర్గాలను రెచ్చగొట్టి శ్రీకాళహస్తిలో పబ్బం గడుపు కోవాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ఇరువురూ కేసులు పెట్టుకున్నారు. అయితే అసలు వ్యవహారాన్ని పక్కకునెట్టి తమ రాజు వారి మాటలకు కట్టుబడి ఎంజీఎం ఆసుపత్రిలో అడ్మిటయ్యారు. ఈ బెట్టింగ్ గొడవను రాజకీయ వివాదంగా సృష్టించి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పెద్ద డ్రామాకు తెరలేపారని తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం.సుబ్బయ్య వ్యాఖ్యానించారు. క్రికెట్ బెట్టింగ్ పెద్ద నేరం. ఈ విషయం బయటకు వస్తే తమ వారికి ఇక్కట్లు తప్పవని రాజకీయరంగు పులమడానికి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి చేసిన ప్రయత్నాలు ఫలించ లేదన్నారు. బెట్టింగ్ గొడవ ఎక్కడో జరిగితే టీడీపీ, జనసేన ఫ్లెక్సీలు వివాదం వద్ద సంఘటన జరిగినట్లు చెప్పడంలోనే నాటక ప్రదర్శన తెలుస్తోందన్నారు. ఎటువంటి గాయాలు లేకుండా ఎంజీఎం ఆసుపత్రిలో శ్రీను, హరీష్ రెడ్డిలను పరామర్శించిన క్రమంలో మధుసూదన్ రెడ్డి వ్యాఖ్యలు అభ్యంతరంగా ఉన్నాయన్నారు. తమ విలేకరులంటూ ప్రస్తావించిన ఆయన టీడీపీ నాయకులు దాడులు చేసినట్లు ఆరోపించడంలో నిజం లేదన్నారు. అసలు విషయాన్ని బయటకు రానీయకుండా కొత్త నాటకానికి తెరతీసారని చెప్పారు. దాడులకు ఎప్పుడూ తెలుగుదేశం పార్టీ కానీ, మా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కానీ ప్రోత్సహించే పరిస్థితి లేదన్నారు. వైసీపీ అధికారంలో మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో విలేకరులపై అసలైన దాడులు జరిగాయన్నారు. అంతే కాకుండా తప్పుడు కేసులు పెట్టించి భయభ్రాంతులకు గురిచేసిన సంఘటనలు ఎవరూ ఇంకా మరిచి పోలేదన్నారు. తమకు అనుకూలంగా లేని విలేకరులు వ్యక్తిగత విషయాల్లో తలదూర్చి ఇబ్బందులకు గురిచేసిన సంఘటనలు అనేకం ఉన్నాయని తెలిపారు. గత వైసీపీ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై వరుస కథనాలను ప్రచురించడంతో జీర్ణించుకోలేక ఒక దినపత్రికు చెందిన విలేకరులు ఏర్పడుకు విమానాశ్రయం సమీపంలో కొనుగోలు చేసిన చేపట్టిన నిర్మాణాలను కూల్చి వేసిన ఘనత మధుసూదన్ రెడ్డికి దక్కుతుందన్నారు. అంతటితో ఆగక ఆ పత్రికలో పనిచేసే ఒక విలేకరిపై హత్యాయత్నంతో పాటు పలు అక్రమ కేసులను బనాయించిన విషయాన్ని అప్పుడే బియ్యం మరచిపోయినట్లు ఉందన్నారు. తర్వాత కూడా సదరు విలేకరిని వదలకుండా దాడులు చేయిస్తామంటూ బెదిరింపులకు గురిచేసిన సంఘటనలు ఉన్నాయన్నారు. శ్రీకాళహస్తిలో ఒక సీనియర్ విలేకరిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారన్నారు. అనేక రకాలుగా విలేకరులను బెదిరింపులకు గురిచేయడం తోపాటు దాడులు చేసిన సంస్కృతి వైసీపీకే దక్కుతుందన్నారు. తమ అవినీతి గుట్టు ప్రజల్లోకి రాకుండా ఉండడానికి మీడియా వ్యవస్థపై ఉక్కుపాదం మోపి బెదిరింపులతో కూడిన చట్టాన్ని తీసుకొచ్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు. శ్రీకాళహస్తి ఆలయంలోకి విలేకరులు కెమెరాలు తీసుకెళ్లకుండా అంక్షలు పెట్టి లోపల జరిగే తమ తప్పులు బయటకు రాకుండా అడ్డుకున్న సంఘటన మరచి పోయావానని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే విలేకరులకు స్వేచ్ఛ నిచ్చి గతంలో విధించిన అంక్షలను తొలగించిన ఘనత ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఈ రోజు కూడా విలేకరులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ వారి సాదక బాధలను తెలుసుకుంటూ పరిష్కారానికి ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని తెలిపారు. దశలు వారీగా అభివృద్ధి పనులు చేస్తూ శ్రీకాళహస్తి రూపు రేఖలను మారుస్తున్న ఎమ్మెల్యే పనితీరు చూసి జీర్ణించుకోలేక తప్పుడు ఆరోపణలు చేయడం మంచిపద్ధతి కాదన్నారు. విలేకరులు క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడి ఆ వ్యవహారంలో గొడవలు పడి దాడులు చేసుకుంటే దానికి రాజకీయ రంగు పులిమి టీడీపీపై నెపం నెట్టి బెట్టింగ్ రాయుళ్లను రక్షించడానికి మధుసూదన్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. విలేకరులనే కాక ప్రతిపక్షంలో ఉంటూ అవినీతి, అక్రమాలపై ప్రశ్నిస్తే తమపై కూడా హత్యాయత్నం, అట్రాసిటీ కేసులు బనాయించిన విషయం మరచి పోవద్దని సూచించారు. ఇప్పటికైనా రాజు వారు నీచ రాజకీయాలు మానుకుని హుందా రాజకీయాలు చేయడం నేర్చుకోవాలని హితవు పలికారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చుక్కల రమేష్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో పత్రిక స్వేచ్ఛను హరించి రాక్షస పాలన కొనసాగించి ఈ రోజు నీతులు చెప్పడం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. ఇవాళ స్వచ్ఛా వాతావరణంలో విలేకరులు పనిచేస్తున్నారని ఇందుకు తెలుగుదేశం ప్రభుత్వం, స్థానికంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కారణంగా చెప్పారు. విలేకరులు నుంచి ప్రతిపక్ష నేతలు వరకు దాడులు చేయించి, అక్రమ కేసులు పెట్టి అడ్డు తొలగించు కోవాలని చూసిందెవరో ప్రజలకు తెలుసునన్నారు. ఇప్పటికైనా మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తాను చేసిన తప్పులను ఇతరులు కూడా చేస్తారని అనుకుని ఎక్కడ ఏది జరిగినా దానికి రాజకీయ రంగు పులామడం మానుకోవాలని సూచించారు.

## కుప్పంలో ఘనంగా ప్రపంచ కార్మికుల దినోత్సవ వేడుకలు



**కుప్పం,మేజర్ న్యూస్:** కార్మికుడు తన చెమట చుక్కలను, రక్త మాంసాలను కరిగించి పని చేస్తేనే ఈ ప్రపంచం ముందుకు సాగుతుంది. వారి శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ జరుపుకునే పండుగే కార్మిక దినోత్సవం. మేడే కార్మికుల ఐక్యత, పోరాటాలకు నిదర్శనంగా నిలుస్తుంధని మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్ అన్నారు.కుప్పం పట్టణంలో 139 వ మేడే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా హమాలీ సంఘం, శ్రీ వినాయక పెయింటర్ వర్కర్స్..యూనియన్, ప్రైవేటు మెకానికల్ టైర్ వర్కర్స్ యూనియన్, మున్సిపల్ పారిశుధ్య సంఘం, ఆటో యూనియన్ల ఆధ్వర్యంలో కార్మికులు జెండాను ఆవిష్కరించి, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. కార్మికుల హక్కుల సాధనకు కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుప్పం కడ పిడి వికాస్ మర్మత్, ఏపిఎస్ఆర్టీసి వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం, టీటీడీ బోర్డు మెంబర్ వైద్యం శాంతరామ్, డాక్టర్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే సంబరాలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి మండలం అమ్మపాలెం గ్రామంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం భగత్ సింగ్ కాలనీలో సి రాజయ్య ఆధ్వర్యంలో మేడే కార్యక్రమంను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మించల శివకుమార్ మాట్లాడుతూ 8 గంటల పని దినం కోసం 19 వ శతాబ్దంలో కార్మిక ఉద్యమం నుండి అంతర్జాతీయ కార్మికులు దినోత్సవం ఉద్యమించడంతో మే డే కొత్త అర్థాన్ని సంతరించుకుందన్నారు కార్మికులు హక్కులు కోసం నిరంతరం పోరాటం చేస్తున్నటువంటి ఎర్ర జెండాకు పిడికిలెత్తి నినాదాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్లమ్మ. సుజాత. బత్తెమ్మ. బుజ్జమ్మ. రమేష్. దేవా. పోలయ్య. రాజేశ్వరి. సుబ్బమ్మ. నాగభూషణమ్మ. భగత్ సింగ్ కాలనీ రాజయ్య. వినాయక, పెంచలయ్య. శివ తదితరులు పాల్గొనడం జరిగింది.

## కార్మికుల ర్యాలీ

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** పోరాడి సాధించుకున్న 48 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లుగా మార్చేందుకు కేంద్రం కుట్రలు చేస్తోందని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు చాపల వెంకటేశ్వర్లు మండిపడ్డారు. నాయుడుపేట మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి మున్సిపల్ కార్మికులు దర్గా మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు మే డే సందర్భంగా ర్యాలీ నిర్వహించి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు చాపల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1886 అమెరికా దేశంలోని చికాగో నగరంలో కార్మికులు తమ హక్కుల కోసం నినదించి ఎనిమిది గంటల పని విధానం కొరకు పెద్ద ఎత్తున పోరాటాలు చేసి ఎనిమిది గంటల పని విధానం సాధించుకున్నారని తెలిపారు. గత సమ్మె కాలపు ఒప్పందాలను తక్షణం అమలు చేయాలని కార్మికుల్ని క్రమబద్ధీకరించాలని ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నెలవల హరికృష్ణ మధు శ్యామలమ్మ ఆరావళి రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మే డే స్ఫూర్తితో హక్కుల సాధిద్దాం



**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** శ్రమజీవుల హక్కుల సాధనకై గలమెత్తి ఉద్యమించిన మేడే స్ఫూర్తితో మెకానిక్ కార్మికుల అభ్యున్నతో. లక్ష్యంగా హక్కుల సాధనకై ఐక్యతతో ఉద్యమిద్దామని తిడుపుతి టూవర్స్ మెకానిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆవుల మునిరెడ్డి పిలుపు నిచ్చారు. తిరుపతి టూవీలర్స్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రవేటు ఫంక్షన్ హాల్లో గురువారం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెకానిక్ వృత్తిలో రాణిస్తున్న కార్మికుల వృత్తికి చేయూతనందిస్తున్న వివిధ కంపెనీల స్పేర్ పార్ట్స్ ప్రతినిధులను జ్ఞాపికలు, కాలువలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెకానిక్ వృత్తినే జీవనంగా నిరంతరం శ్రమిస్తూ కుటుంబాలను పోషించుకుంటున్న కార్మికుల సేవలు ఎనలేనివని కొనియాడారు. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తోందన్నారు. కార్మికులకు అందగా ఉంటూ వారి అభ్యున్నతి ఆరోగ్య పరిరక్షణ కోసం అసోసియేషన్ తగు చర్యలు తీసుకుంటోందని భరోసా ఇచ్చారు. మెకానిక్ కార్మికులందరూ ఐక్యతతో ముందడుగు వేస్తూ అసోసియేషన్ అభివృద్ధికి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్మికులందరికీ ప్రోత్సహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి జలంధర్, నాయకులు లక్ష్మణరావు, ప్రభు, గురు ఆచారి, బాబు, సోమశేఖర్, కేశవ, జాకీర్, రాము, మెకానిక్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో డొక్కా సీతమ్మ అన్నదానం



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ స్ఫూర్తితో శ్రీకాళహస్తి పట్టణం నందు ప్రతి గురువారం మధ్యాహ్నం బస్టాండ్ సెంటర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈరోజు 42 వవారం బస్టాండ్ సెంటర్లో అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తోట గణేష్, తొట్టంబేడు మండల ఇంచార్జ్ పేట చంద్రశేఖర్, పట్టణ ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి, సురేష్ ,వెంకటరమణ యాదవ్, మనీ ,చందు యాదవ్, దినేష్,మునిచంద్ర,చందు, ముని కుమార్, వెంకటయ్య, వీర మహిళలు,శారద, గాయత్రి ,బత్తేమ్మ, పాల్గొన్నారు.

## ప్రతి కార్మికుడికి మెరుగైన జీవనం స్థిరమైన ఆదాయం భద్రత కల్పించడమే టిడిపి లక్ష్యం..

**తిరుపతి, మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని ప్రతి కార్మికుడికి మెరుగైన జీవనంతో పాటు స్థిరమైన ఆదాయం భద్రత కల్పించడమే తెలుగుదేశం ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ తెలిపారు. రేణిగుంట రోడ్డు లోని టిడిపి పార్లమెంటు కార్యాలయం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎన్టియుసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల దినోత్సవం తెలుగుదేశం పార్టీ గౌరవిస్తుందని, కూలీల కార్మికుల సంక్షేమానికి నారా చంద్రబాబు నాయుడు పెద్దపీట వేస్తున్నారన్నారు. టిడిపి పాలనలో కార్మికుల సంక్షేమం కోసం శ్రామిక భీమా పథకం, కౌలు కార్మికులకు వృత్తి నైపుణ్యాభివృద్ధి శిక్షణ, వృత్తి ఆధారిత ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తుందని చెప్పారు. కార్మికులు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందని చెప్పారు. నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణ కార్యక్రమాలు, కార్మికులకు ఆధునిక వృత్తి నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దంపూరి భాస్కర్ యాదవ్, రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి నైనారు మహేష్ యాదవ్, టిడిపి తిరుపతి పార్లమెంట్ కార్యదర్శి యశ్వంత్ రెడ్డి రవిశంకర్ యాదవ్, చెంబకూరు రాజయ్య, లోకేష్ రెడ్డి అప్ప నాయుడు సుబ్బారావు, సిరి వేలు భారతి, గంధం బాబు, రామారావు పలువురు కార్మికులు పాల్గొన్నారు.



## వన్నీయకుల క్షత్రియులకు సముచిత స్థానం కల్పించింది చంద్రబాబు మాత్రమే

### సీఎం చంద్రబాబుకు ఎప్పటికీ మేము రుణపడి ఉంటాం
### కుప్పం వన్నియకులక్షత్రియుల సంఘం




**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపల్ చైర్మన్ గా వన్నీయకుల క్షత్రియులకు సామాజిక వర్గానికి చెందిన సెల్వ రాజ్‌కు అవకాశం ఇచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కుప్పం వన్నెకులక్షత్రియ సంఘం తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు లోకేష్, కొల్లు రవీంద్ర చిత్రపటాలకు వన్నియకుల క్షత్రియుల సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. అనంతరం వారు పత్రికా విలేకరుల సమావేశంలో మునిసిపల్ చైర్మన్ సెల్వరాజు, వన్నియకుల క్షత్రియ సంఘం నాయకులు సాంబశివం, రాష్ట్ర సాధికార సమితి అధ్యక్షులు రాజు, కాణిపాకం వెంకటేశ్, వన్నియకుల క్షత్రియ స్టేట్ డైరెక్టర్ వేణులు మాట్లాడారు.సీఎం చంద్రబాబు బీసీలకు పెద్ద పీట వేశారని,సాధారణమైన వ్యక్తి అయిన సెల్వరాజుకు కుప్పం మున్సిపల్ చైర్మన్ పదవినీ సీఎం చంద్రబాబు ఇచ్చారన్నారు.ప్రలోబాలు పెట్టీ చైర్మన్ పదవిని టీడీపీ కైవసం చేసుకుందని వైసీపీ ఎమ్మెల్సీ భరత్ అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు.తెలుగుదేశం పార్టీ కోసం అన్నివిధాలా కృషి చేస్తామన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో అక్రమంగా టీడీపీ నేతల పై అక్రమ కేసులు పెట్టారన్నారు.రాష్ట్ర అభివృద్ధి సీఎం చంద్రబాబుతోనే సాధ్యంమన్నారు.వన్నీయకుల క్షత్రియులకు సముచిత స్థానం కల్పించింది తెలుగుదేశం పార్టీ మాత్రమే.. అన్నారు.భరత్ డొనేషన్లు తీసుకొని ఎంపీపీ పదవులను అమ్ముకున్నారాని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, కాణిపాకం వెంకటేష్, మాజీ ఎంపీపీ సాంబశివం,మాజీ ఎంపీపీ జిఎం రాజు, మురళి, పార్థసారథి, సతీష్, పాండు పాల్గొన్నారు.

## అనంతాళ్వార్ అవతార ఉత్సవాలు ప్రారంభం

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుపతి గోవిందరాజస్వామివారి ఆలయంలో మధురకవి ఆళ్వార్, అనంతాళ్వార్ అవతార ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలను మే 10వ తేదీ వరకు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు.మే 10వ తేదీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ గోవిందరాజ స్వామి వారు మధురకవి ఆళ్వార్, అనంతాళ్వార్ వారి సన్నిధికి వేంచేసి భక్తులను అనుగ్రహించనున్నారు. మధురకవి ఆళ్వార్ దక్షిణ భారతదేశంలోని 12 మంది ఆళ్వార్లలో శ్రీ మధురకవి ఆళ్వార్ ఒకరు. ఈయన నమ్మాళ్వార్ శిష్యుడు, పన్నెండు మంది ఆళ్వార్లలో గొప్పవాడిగా పరిగణించబడ్డారు. అనంతాళ్వార్ దక్షిణ భారతదేశంలోని ప్రముఖ ఆచార్య పురుషులలో అనంతాళ్వార్ ఒకరు. భగవత్ రామానుజాచార్యుల ఆదేశానుసారం తిరుమలకు వచ్చి పుష్ప కైంకర్యాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా వివిధ రకాల సుగంధభరిత పుష్పాల మొక్కలతో ఆయన తోటను ఏర్పరచారు.

## జగన్మోహన్ రెడ్డిని కలిసిన వైకాపా నేతలు

**శాంతిపురం మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కుప్పం పార్టీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ భరత్, మాజీ రెస్కో చైర్మన్ సెందిల్ ఆధ్వర్యంలో శాంతిపురం వైకాపా నేతలు గురువారం విజయవాడలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ కన్వీనర్ బుల్లెట్ దండపాణి మండల సమస్యల గురించి జగన్మోహన్ రెడ్డి కి తెలియజేసినట్లు తెలిపారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. జగన్ను కలిసిన వారిలో శాంతిపురం మండల పార్టీకి నూతనంగా ఎంపికైన నడింపల్లి చలపతి, కడపల్లి మురుగేష్ తదితరులు ఉన్నారు.




## సిపిఎస్ ఉద్యోగులకు ప్రభుత్వం ప్రాథమిక కల్పించాలి

### సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సమీర్ డిమాండ్

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** రాష్ట్రంలో గల 3.5 లక్షల సీపీస్ ఉద్యోగులను ద్వితీయ శ్రేణి ఉద్యోగులుగా మార్పు చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సీపీయస్ ఉద్యోగులు వ్యతిరేకిస్తూ తమకు ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు.. ఇందులో భాగంగానే ఉద్యోగుల పరిస్థితిని ప్రభుత్వానికి తెలియజేయడం కోసం కార్మిక దినోత్సవం నాడు జిల్లా కేంద్రమైన చిత్తూరు లో గురువారం చైతన్య యాత్రను ప్రారంభించామని సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సమీర్ తెలిపారు. సీపీస్ పథకం అమలు చేసినప్పటి నుంచి ఇప్పటి వరకు సమస్యలు కుప్పలు తెప్పలుగా పెరుగుతోందని, ఉద్యోగుల సమస్యల పరిష్కార మార్గానికి ఏ ప్రభుత్వం కానీ, అధికారులు కానీ చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఒక్క సమస్య పరిష్కారానికి నెలల తరబడి అధికారుల చుట్టూ తిరుగుతూ ఉండాల్సిన పరిస్తితి ఉందన్నారు. ప్రభుత్వాలు చెప్పే మాటలు, చేసే పనులకి పొంతన లేకుండా పోయిందన్నారు. ఎన్నికల సమయంలో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల పక్షపాతిగా కనిపించే ప్రభుత్వ పెద్దలు, ఎన్నికలైయ్యాక, ఉద్యోగులు కనీసం సమాజం లో భాగమే అన్న విషయాన్ని కూడా విస్మరించే పరిస్థితుల్లో ప్రభుత్వాలు ఉన్నాయని ఆరోపించారు. ఇకనైనా అధికార యంత్రాంగం స్పందించి సీపీఎస్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశలవారీగా ఉద్యమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బాజీ పఠాన్, కార్యదర్శి రాజేశ్వరరావు, రామాంజనేయులు, చీరల కిరణ్, దేవకుమార్, హరిప్రసాద్ ఱెడ్డి, మోహన్‌కుమార్, సుబ్బలక్ష్మీ, పాతిమ్మ, పవన్, రేఖ, మురళీ తదితరులు పాల్గొన్నారు.





## సీఎం చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

**ఓజిలి, మేజర్ న్యూస్:** పేదకు పింఛన్‌లను ప్రవేశపెట్టిన ఘనత టీడీపీదేనని కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రతీ నెల 1వ తేదీనే పెన్షన్ పంపిణీ కార్యక్రమం సీఎం నారా చంద్రబాబు నాయుడు చేపడుతున్నారని కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఓజిలి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు పేర్కొన్నారు . గురువారం ఓజిలి మండలంలోని పున్నేపల్లి గ్రామంలో మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో గురువారం స్వయంగా పెన్షన్ మొత్తాన్ని లబ్ధిదారులకు, వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు స్వయంగా ఆయన చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి రాగానే విడతల వారీగా కాకుండా ఒకేసారి ఫించన్ పెంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారని అన్నారు. చంద్రబాబు సారధ్యంలో నవ్యాంధ్ర నిర్మాణం సాకారం అవుతుందని అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## కార్మిక దినోత్సవ వేడుకలు

**కుప్పం మేజర్‌న్యూస్:** కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కుప్పం పట్టణంలో మే ఒకటవ తారీఖున కార్మిక, కర్షక శ్రమ జీవులు వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఏపీఎస్ ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు, కడా పీడి వికాస్ మరమ్మాత్ పాల్గొన్నారు. ఈ వేడుకలలో భాగంగా కార్మికులు పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరి షాదీ మహల్ వద్దకు చేరుతున్నారు. అనంతరం కార్మిక దినోత్సవ ప్రత్యేకతను వివరిస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రమజీవుల జీవితాలలో వెలుగులు నింపడానికి అహర్నిశలు శ్రమిస్తున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా కార్మిక సమస్యలపై ఆరా తీస్తూ, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిటిడి పాలకమండలి సభ్యులు శాంతారామ్, కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్, పురపాలక సంఘ అధ్యక్షులు సెల్వరాజు, మాజీ ఎంపీపీ సాంబశివం, డీకే పల్లి మణి తదితరులు పాల్గొన్నారు.



## కిషోరీ బాలిక వికాసం వేసవి శిక్షణా ప్రణాళిక గోడ పత్రికను విడుదల

**తిరుపతి బ్యూరో ,మేజర్ న్యూస్:** కిషోరీ బాలిక వికాసం వేసవి శిక్షణా కార్యక్రమాల ప్రణాళిక గోడ పత్రికను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోజు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారిని చైతన్య వంతులు చేయవలసిన అవసరం ఉన్నదని తెలిపారు ఈ కార్యకలాపాలను సమర్ధ వంతంగా అమలుఅయ్యేలా అన్ని శాఖలు సమర్ధవంతగా పని చేయవలెనని తెలిపారు. మే 2 నుంచి జూన్ 10 వరకు వివిధ అంశములు పైన మహిళా పోలీస్, అంగన్వాడీ టీచర్, ఏ ఎన్ ఎం, ఆశా వర్కర్, మొదలగు వారు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించనున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమములో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి వసంత బాయి, సిడిపిఓ శివ శంకర్, మిషన్ వాత్సల్య సిబ్బంది పాల్గొన్నారు.

